# విశాలాంధ్ర



ఏలూరు
పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

బుధవారం 01 మే 2024 8 పేజీలు


## ప్రజాస్వామ్య పరిరక్షణ ఏకైక లక్ష్యం

### రాష్ట్ర ప్రత్యేక పోలీసు అబ్జర్వర్ దీపక్ మిశ్రా

విశాలాంధ్ర-ఏలూరు: దేశం కోసం మనం చేసే విధ్యుక్త ధర్మంలో ఎన్నికల నేపథ్యంలో నిర్వహించే విధి నిర్వహణ ఎంతో కీలకమని రాష్ట్ర ప్రత్యేక ఎన్నికల పోలీసు అబ్జర్వర్ దీపక్ మిశ్రా పేర్కొన్నారు.మంగళవారం మధ్యాహ్నం రాష్ట్ర పోలీసు పరిశీలకులు దీపక్ మిశ్రా జిల్లా పర్యటన సందర్భంగా ఏలూరు కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు డీజీపీ శంఖ బ్రత బాగ్చి, జిల్లా ఎన్నికల పోలీసు పరిశీలకులు టి.శ్రీధర్, ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్, జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దీపక్ మిశ్రా మాట్లాడుతూ విధి నిర్వహణలో పోలీసులకు కులం, మతం, ప్రాంతం, తరతమ బేధం లేకుండా ప్రవర్తించాల్సి ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటర్లు స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు వ్యవస్థ విధులను నిర్వర్తించాలని, జిల్లా ఎన్నికల అధికారితో సమన్వయం చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక ఎన్నికల పోలీసు అధికారి దీపక్ మిశ్రా సూచించారు. పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటరు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా అందరం సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈవిఎంల తరలింపు సమయంలో సంబంధిత వాహనాలకు ముందు బ్యాక్ కెమేరాతో వీడియో చిత్రీకరణ చేయాలని,

▶మిగతా 2లో..

## కాంగ్రెస్‌కు ఓటేయండి

- దోపిడీ దారులనుండి దేశాన్ని, రాష్ట్రాన్ని కాపాడుకోండి
- సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు

విశాలాంధ్ర - రాజమండ్రి: బీజేపీ, వైసీపీ, టీడీపీ లాంటి దోపిడి దారులనుండి దేశాన్ని , రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే ప్రజలందరు కాంగ్రెస్‌కు ఓటు వేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపునిచ్చారు. మంగళవారం మల్లయ్య పేట , కాతేరు ఆనంద్ నగర్ , బాలాజీపేట తదితర ప్రాంతాలలో ఇంటింటా ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ఇతర పార్టీలను అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపే ప్రయత్నాలు చేస్తున్నారని అందులో భాగంగానే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అక్రమంగా అరెస్టు

▶మిగతా 2లో..

## ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించండి

### కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ , తూర్పుగోదావరి జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె. మాధవీ లత, పార్లమెంట్ జనరల్ సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళ వారం కలెక్టరేట్‌లో వ్యయపరిశీలకులు, జాయింట్ కలెక్టర్ తేజభరత్, ఎన్నికల పరిశీలకులు సమక్షంలో రాజకీయ పార్టీల నాయకులకు ఎన్నికల విధి విధానాలపై వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్/ డి ఈ ఓ మాధవీలత మాట్లాడుతూ, ఎన్నికల పోటీలో నిలిచే అభ్యర్థులు ఖరారైందని, తదుపరి ప్రక్రియ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. ఏప్రియల్ 18 నుంచి అభ్యర్థులు నామినేషన్ వేసిన నాటి నుంచి ఖర్చులను ఆయా అభ్యర్థుల ఖాతాలకు చూపడం జరుగుతుందని తెలియ చేశారు. అభ్యర్థుల ఖర్చుల పై జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు పర్యవేక్షణ చేస్తుంటాయని తెలిపారు. పోటీలో నిలిచే అభ్యర్థులు ఖచ్చితంగా కొన్ని హక్కులు ఉంటాయని,ఎన్నికల

▶మిగతా 2లో..

### ఫిర్యాదుల స్వీకరణకు

## అందుబాటులో ఎన్నికల పరిశీలకులు

విశాలాంధ్ర-ఏలూరు: ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో పోటీలో ఉన్న అభ్యర్థులు, ప్రజలు ప్రస్తుత ఎన్నికలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు ఉంటే ఎన్నికల పరిశీలకుల దృష్టికి ఫోన్ ద్వారా లేదా, అర్జీల రూపంలో తెలియజేయవచ్చునని ఎన్నికల సాధారణ పరిశీలకులు, పోలీసు పరిశీలకులు మంగళవారం సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. వీరుబస చేసే ఏలూరు కలెక్టరేట్ సమీపంలోని రెవిన్యూ గెస్ట్ హౌస్‌లో ప్రతి రోజూ ఉదయం గం.11నుంచి సాయంత్రం గం.5లోపు ఆయా నియోజకవర్గాలకుసంబంధించిన పరిశీలకులకు ఫిర్యాదులు అందజేయవచ్చునన్నారు. పోలీసు పరిశీలకులు ఏలూరు జెడ్పి గెస్ట్ హౌస్‌లో ప్రతిరోజు ఉదయం గం.11నుంచి మధ్యాహ్నం గం.12వరకు అందుబాటులో ఉంటారన్నారు.

## పోలవరం,చింతలపూడి పూర్తి చేస్తాం

- కొల్లేరును 3వ కాంటూరుకు కృషి చేస్తా
- పామాయిల్ రైతులకు మద్దతు ధర ప్రకటిస్తాం
- మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: తాను అధికారం చేపట్టిన తక్షణమే తొలి సంతకం డి.ఎస్.సి. నియమాలకు సంబంధించి నిర్ణయం తీసుకుంటామని టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. ప్రజాబలం యాత్రలో భాగంగా మంగళవారం దెందులూరు బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పోలవరం ప్రాజెక్టును 28 సార్లు ప్రత్యక్షంగా సందర్శించానని 72 శాతం పనులు పూర్తి చేసి ప్రాజెక్టు నిర్మాణ పనులు పరిగెత్తించానని తెలిపారు. అనంతరం అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి జగన్ ప్రాజెక్టులు పూర్తి చేయని అసమర్థుడు అని ఎద్దేవా చేశారు. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని తక్షణమే చేపట్టి అవసరమైతే రెండు చోట్ల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించి దెందులూరుకు సాగునీరు, తాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలో పామాయిల్ రైతులకు మద్దతు ధర కల్పిస్తానన్నారు. ఆక్వా రైతులకు యూనిట్ కు కేవలం రూ.1.50 విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు నెలకు రూ.1500 చొప్పున సంవత్సరానికి రూ.18 వేలు ఇస్తామని

▶మిగతా 4లో..

## పోలీసు శాఖకు వన్నెతెచ్చేలా విధులు

### పోలీసు ప్రత్యేక పరిశీలకులు దీపక్ మిశ్రా

విశాలాంధ్ర - భీమవరం: ఎన్నికల విధులను పోలీసు వ్యవస్థకు వన్నె తెచ్చేలా నిర్వహించాలని ప్రత్యేక పోలీస్ పరిశీలకులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి దీపక్ మిశ్రా తెలిపారు. మంగళవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కలెక్టరేట్లోని వశిష్ట కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక పోలీస్ పరిశీలకులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి దీపక్ మిశ్రా.. లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, నరసాపురం పార్లమెంటరీ నియోజక వర్గ పోలీస్ అబ్జర్వర్ శైలేష్ కుమార్ సిన్హా, ఐపీఎస్, ఏలూరు రేంజ్ ఐజి జి.వి.జి అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్లతో కలసి సమావేశమై ఎన్నికలలో పోలీస్ వ్యవస్థ చేపట్టాల్సిన చర్యలపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పోలీస్ పరిశీలకులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి దీపక్ మిశ్రా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పోలీస్ నిష్పక్షపాతంగా, నిర్భయంగా విస్తృత అధికారాలను ప్రజల సంరక్షణకు వినియోగించాలన్నారు. పోలీస్ వ్యవస్థకు, యూనిఫామ్‌కు గౌరవాన్ని కలిగించే విధంగా ఎన్నికల విధులు నిర్వహించాలని సూచించారు. తొలుత జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ ప్రత్యేక పోలీస్

▶మిగతా 4లో..

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు

**విశాలాంధ్ర-మండవల్లి:** కైకలూరు నియోజకవర్గం మండవల్లి మండలంలోని కొవ్వాడ గ్రామం పోలింగ్ కేంద్రం 10,11లను, దెయ్యంపాడు గ్రామంలోని పోలింగ్ కేంద్రం 12,13,14 లను మంగళవారం ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్ ఎ రామన్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. విభిన్న ప్రతిభావంతులు తమ ఓటుహక్కు వినియోగించుకునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన ర్యాంపును పరిశీలించారు. పోలింగ్ రోజున ఓటర్లకు ఏవిధమైన అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. వీరివెంట కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె. భాస్కర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ టి. శ్రీపూజ తదితరులు ఉన్నారు.

## సత్యనారాయణ సేవలు చిరస్మరణీయం

రాష్ట్ర పశుసంవర్ధకశాఖ సంచాలకులు అమరేంద్రకుమార్

**విశాలాంధ్ర- పెంటపాడు :** పశుసంవర్ధకశాఖలో ఉద్యోగ బాధ్యతతో నిరం తరం శ్రమిస్తూ విధులు నిర్వహించి రాష్ట్ర స్థాయిలోనే పేరు ప్రఖ్యాతలు సాధించిన పితాని సత్యనారాయణ సేవలు చిరస్మరణీయ మని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ సంచాలకులు డాక్టర్ ఆర్. అమరేంద్ర కుమార్ అన్నారు. మండలకేంద్రమైన పెంటపాడులోని పశు సంవర్ధకశాఖ కార్యాలయంలో మంగళ వారం వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్గా పదవీ విరమణ పొందిన సత్యనారాయణ దంపతులకు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ అమరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ విధుల్లో భాగంగా పశు రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. గ్రామాల్లో పశువులు వ్యాధులకు గురైనప్పుడు రాత్రి, పగలు అనే తేడాలేకుండా వైద్యం అందించి వాటి ఆరోగ్య పరిరక్షణకు నిరంతరం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మురళీకృష్ణ, విజయనగరం జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ విశ్వేశ్వరరావు, తాడేపల్లిగూడెం పశుసంవర్ధకశాఖ ఉప సంచాల కులు డాక్టర్ సుధాకర్, తణుకు డిడి డాక్టర్ హుస్సేన్. ఎడి నాయక్, డాక్టర్ మహేష్, బాబూరావు, తోటి అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల యూని యన్ అధ్యక్ష కార్య దర్శులు, అధికారులు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని పితాని సత్యనారాయణ దంపతులను సత్కరించి అభినందనలు తెలిపారు.

## కైకలూరులో స్ట్రాంగ్ రూమ్ పరిశీలన

**విశాలాంధ్ర-కైకలూరు:** ఎన్నికల నేపథ్యంలో కైకలూరు మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ను మంగళవారం ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్ ఎ రామన్ పరిశీలిం చారు. అక్కడ ఏర్పాట్లపై సంబంధిత అధికారుల నుండి వివరాలు అడిగి స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు నిరంతరం ఉండా లని సంబంధిత అధికారులకు సూచించారు. వీరివెంట కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె. భాస్కర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ టి. శ్రీపూజ తదితరులు ఉన్నారు.

## గ్రామ పంచాయతీ కార్యాలయం - కోమర్రు

టెండరు ప్రకటన ముదినేపల్లి మండలం

**ఆర్.ఓ.సి.నెం.3/2024** **తేది : 30-04-2024**

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, **కోమర్రు** గ్రామ పంచాయతీకి 2024-2025 సంవత్సరమునకు అనగా **ది. 15-05-2024 నుండి 31-03-2025** వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు **ది. 07-05-2024వ తేది ఉదయం 10.30 గం॥ల నుండి 12.00 గం॥ల వరకు** గ్రామ పంచాయతీ కార్యాలయములో పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడి అదేరోజు **మధ్యాహ్నం 12.30 గం॥లకు** హాజరైన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

| వ | పని వివరము | పని కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1 | పి.డబ్ల్యూయస్ స్కీమ్ నిర్వహణ కొరకు మోటార్ ఆపరేటర్ (1) వ్యక్తి | 15-5-2024 నుండి 31-3-2025 వరకు | రూ.1000/- |
| 2 | వీధి దీపములు రిపేర్లు నిమిత్తం ఎలక్ట్రీషియన్ (1) వ్యక్తి | ,, | రూ.1000/- |
| 3 | పారిశుద్ధ్య పనులు నిర్వహణ కొరకు స్వీపరు (1) ఒక వ్యక్తి | ,, | రూ.1000/- |

**గమనిక :** 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) గ్రామ పంచాయతీ నిధులను బట్టి చెల్లింపులు జరుపబడును. 3) టెండర్లు నిర్వహించుటకు (లేదా) రద్దు చేయుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.

సం/- కూనపరెడ్డి శ్రీసాయికృష్ణ
సర్పంచ్

సం/- జె.గిరిజ
పంచాయతీ కార్యదర్శి

## ఏకైక లక్ష్యం (1వ పేజీ తరువాయి)

(1వ పేజీ తరువాయి)

మార్గమధ్యంలో ఎక్కడా వాహనాన్ని నిలుపుదల చేయకూడదని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో 13 మంది, 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 86 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు. రాష్ట్ర సరిహద్దు జిల్లాలైన భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి ఇరువైపుల నుంచి సమాచార మార్పిడికోసం చర్యలు తీసుకున్నామన్నారు. ముఖ్యంగా పోలింగ్ రోజున అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఓటర్ల తరలింపు జరుగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు సీజర్స్ ప్రక్రియలో రూ.14.09 కోట్లు సీజ్ చెయ్యడం జరిగిందన్నారు. జిల్లాలో 415 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు 612 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామన్నారు.

జిల్లా ఎస్.పి డి. మేరీ ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో 1082 ప్రాంతాల్లో 1743 పోలింగ్ కేంద్రాలు వుండగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 415 ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో ఇంటర్ స్టేట్ 8 చెక్ పోస్టులను ఏర్పాటు చేయగా జిల్లాలో మరో 22 చెక్ పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. 245 వెపన్స్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి, అదనపు ఎస్పీ స్వరూప రాణీ, డిఆర్వో డి. పుష్పమణి, సెబ్ జాయింట్ డైరెక్టర్ ఎన్ సూర్యచంద్రరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ పరమేశ్వరన్, ఎల్ డిఎం నీలాద్రి, పలువులు నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## ఓటేయండి (1వ పేజీ తరువాయి)

చేశారని తెలిపారు. జార్ఖండ్ సీఎం పై అక్రమ కేసులు బనాయించారని, బిజెపి అంట కాగుతున్న పార్టీలను వెనకేసుకుంటూ ప్రశ్నిస్తున్న పార్టీలపై కేసులు బనాయించే ప్రయత్నం చేస్తూ మొండి వైఖరి ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఇలాంటి మతోన్మాద పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు. ఈ ప్రచారంలో సీపీఐ నగర కార్యదర్శి వి. కొండలరావు , జిల్లా కార్యవర్గ సభ్యులు కె జ్యోతి రాజు, తోట లక్ష్మణ, సిటీ సభ్యులు టి. నాగేశ్వరరావు, సాగర్, కార్యకర్తలు సుజనమ్మ, కొండవతి తదితరులు పాల్గొన్నారు.

## సహకరించండి (1వ పేజీ తరువాయి)

యంత్రాంగం కూడా కొన్ని హక్కులు, అధికారులూ కలిగి ఉంటాయని బాల సుబ్రహ్మ ణ్యం తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్, రూరల్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి ఎన్. తేజ్ భరత్ తెలియ చేశారు. పార్లమెంటు నియోజక ఎన్ని కల వ్యయ పరిశీలకుల జై అరవింద్, అసెంబ్లి నియో జక వర్గ రోహిత్ నగర్ మాట్లాడుతూ, అభ్యర్థులు నామినేషన్ వేసిన నాటి నుంచి ఖర్చులు, వివిధ అనుమతులకు సంబం ధిత మార్గదర్శకాలు మేరకు సువిధఅనుమతులు తప్పనిసరని పేర్కొన్నారు.

### దస్తావేజులు పోయినది

శ్రీరాజా దంతులూరి లక్ష్మీపతిరాజు, తండ్రి : శ్రీరాజా దంతులూరి వెంకట సత్యనారాయణ రాజు, వయస్సు : 50 సం॥రాలు, డోర్ నెం. 1-3-18/20రు, సూర్యనారాయణపురం, భీమవరం మున్సిపల్ ఏరియా, భీమవరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా, అను నేను ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నాకు చెందిన ఒరిజినల్ దస్తావేజు నెం.లు 1935/2005, 1936/2005 గల సదరు దస్తావేజులును ఒక కవరులో పెట్టుకుని ది.25-04-2024 తేదీ నాడు మా ఇంటి వద్దనుండి భీమవరం సబ్-రిజిస్ట్రారు ఆఫీసుకు వెళ్తుండగా మార్గమధ్యములో సదరు దస్తావేజులు పెట్టి కవరు జారి పడిపోయినది. ఎంతవెదికినను దొరకలేదు. కావున ఎవరికైనా దొరికినచో పైన తెలిపి చిరునామాకు అందచేయగలరు.

## గ్రామ పంచాయతీ కార్యాలయం - బొమ్మనంపాడు

టెండరు ప్రకటన ముదినేపల్లి మండలం

**ఆర్.ఓ.సి.నెం.04/2024** **తేది : 30-04-2024**

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, **బొమ్మనంపాడు** గ్రామ పంచాయతీకి **2024-2025** సంవత్సరమునకు అనగా **ది. 01-04-2024 నుండి 31-03-2025** వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు **ది. 3-5-2024వ తేది ఉదయం 10.30 గం॥ల నుండి 12.00 గం॥ల వరకు** గ్రామ పంచాయతీ కార్యాలయములో పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడి అదేరోజు **మధ్యాహ్నం 12.30 గం॥లకు** హాజరైన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

| వ | పని వివరము | పని కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1 | పి.డబ్ల్యు.ఎస్. స్కీమ్ పనులు (2) వ్యక్తులు | 1-4-2024 నుండి 31-3-2025 వరకు | రూ.1000/-లు లేదా తత్సమానమైన |
| 2 | పారిశుద్ధ్య సిబ్బంది (1) వ్యక్తి | 1-4-2024 నుండి 31-3-2025 వరకు | రూ.1000/-లు లేదా తత్సమానమైన |
| 3 | ఎలక్ట్రీషియన్ (1) ఒక వ్యక్తి | 1-4-2024 నుండి 31-3-2025 వరకు | రూ.1000/-లు లేదా తత్సమానమైన |

**గమనిక :** 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) గ్రామ పంచాయతీ నిధులను బట్టి చెల్లింపులు జరుపబడును. 3) టెండర్లు నిర్వహించుటకు (లేదా) రద్దు చేయుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.

సం/- దారం సుధ
సర్పంచ్

సం/- జె.గిరిజ
పంచాయతీ కార్యదర్శి

## గ్రామ పంచాయతీ కార్యాలయం - కాకరవాడ

టెండరు ప్రకటన ముదినేపల్లి మండలం

**ఆర్.ఓ.సి.నెం.2/2024** **తేది : 30-04-2024**

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, **కాకరవాడ** గ్రామ పంచాయతీకి **2024-2025** సంవత్సరమునకు అనగా **ది. 15-05-2024 నుండి 31-03-2025** వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు ది. **07-05-2024వ తేది ఉదయం 10.30 గం॥ల నుండి 12.00 గం॥ల వరకు** గ్రామ పంచాయతీ కార్యాలయములో పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడి అదేరోజు **మధ్యాహ్నం 12.30 గం॥లకు** హాజరైన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

| వ | పని వివరము | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1 | పి.డబ్ల్యూయస్ స్కీమ్ నిర్వహణ కొరకు మోటార్ ఆపరేటర్ (1) వ్యక్తి | 15-5-2024 నుండి 31-3-2025 వరకు | రూ.1000/- |
| 2 | వీధి దీపములు రిపేర్లు నిమిత్తం ఎలక్ట్రీషియన్ (1) వ్యక్తి | ,, | రూ.1000/- |
| 3 | పారిశుద్ధ్య పనులు నిర్వహణ కొరకు స్వీపరు (1) ఒక వ్యక్తి | ,, | రూ.1000/- |

**గమనిక :** 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) గ్రామ పంచాయతీ నిధులను బట్టి చెల్లింపులు జరుపబడును. 3) టెండర్లు నిర్వహించుటకు (లేదా) రద్దు చేయుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.

సం/- కె. రామారావు
సర్పంచ్

సం/- జె.గిరిజ
పంచాయతీ కార్యదర్శి

## గ్రామ పంచాయతీ కార్యాలయం - శ్రీహరిపురం

టెండరు ప్రకటన ముదినేపల్లి మండలం

**ఆర్.ఓ.సి.నెం.05/2024** **తేది : 30-04-2024**

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, **శ్రీహరిపురం** గ్రామ పంచాయతీకి **2024-2025** సంవత్సరమునకు అనగా ది. **01-04-2024 నుండి 31-03-2025** వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు **ది. 3-5-2024వ తేది ఉదయం 11.30 గం॥ల నుండి 12.30 గం॥ల వరకు** గ్రామ పంచాయతీ కార్యాలయములో పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడి అదేరోజు **మధ్యాహ్నం 2.00 గం॥లకు** హాజరైన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

| వ | పని వివరము | పని కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1 | మంచినీటి సరఫరా (1) వ్యక్తి | 1-4-2024 నుండి 31-3-2025 వరకు | రూ.1000/-లు లేదా తత్సమానమైన |
| 2 | పారిశుద్ధ్య పనులు (2) వ్యక్తులు | 1-4-2024 నుండి 31-3-2025 వరకు | రూ.1000/-లు లేదా తత్సమానమైన |
| 3 | ఎలక్ట్రీషియన్ (1) ఒక వ్యక్తి | 1-4-2024 నుండి 31-3-2025 వరకు | రూ.1000/-లు లేదా తత్సమానమైన |

**గమనిక :** 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) గ్రామ పంచాయతీ నిధులను బట్టి చెల్లింపులు జరుపబడును. 3) టెండర్లు నిర్వహించుటకు (లేదా) రద్దు చేయుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.

సం/- పరసా విశ్వేశ్వరరావు
సర్పంచ్

సం/- జె.గిరిజ
పంచాయతీ కార్యదర్శి

## కాంగ్రెస్ హయాంలోనే భీమవరం అభివృద్ధి

**విశాలాంధ్ర -భీమవరం:** కాంగ్రెస్ హయాంలో భీమవరం నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, టిడిపి, వైసిపి చేసింది శూన్యమని భీమవరం అసెంబ్లీ అభ్యర్థి అంకెం సీతారామ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని గునుపూడి, తాడేరు, ఇందిరమ్మ కాలనీ తదితర ప్రాంతాల్లో సిపిఐ, సిపిఎం శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఇందిరమ్మ కాలనీలో మంచినీటి సమస్య, డ్రైనేజీ సమస్య అధికంగా ఉందని ఆయన దృష్టికి స్థానికులు తీసుకురాగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రత్యేకించి వాటర్ ట్యాంకర్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. భీమవరం పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పార్ల మెంటు కాంగ్రెస్ అభ్యర్థి కెబిఆర్ నాయుడుకు అసెంబ్లీకి తనకు హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపిం చాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయ కులు చెల్ల బోయిన వెంకటేశ్వరరావు, ఎం.వైకుంతరావు, డి.త్రిమూ ర్తులు, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపన సుబ్రహ్మణ్య రాజు ( జె ఎస్ ఆర్), జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోమునాగ కేశవ్ బాబు, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిభకు పేదరికం అడ్డుకాదు

### భీమవరం ఆర్డీఓ శ్రీనివాసులురాజు

**విశాలాంధ్ర -భీమవరం:** ప్రతిభకు పేదరికం అడ్డులేదని, ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అన్ని సౌకర్యాలు ఉంటాయని విద్య కోసం నిరంతర పట్టుదలతో విద్యార్థులు ఉంటే ప్రగతి సాధన సులభమవుతుందని ఆర్డీఓ కె.శ్రీనివాసులు రాజు అన్నారు. శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పదవ తరగతి ప్రతిభావంతులను ఆర్డీఓ శ్రీనివాసులు రాజు అభినందించారు. తాను సాధారణ రైతు కుటుంబంలో జన్మించానని, ప్రభుత్వ పాఠశాల్లో చదివానని, క్రమశిక్షణతో ముందుకు సాగితే ప్రగతి సాధించవచ్చన్నారు. కేవలం పాస్ మార్కుల కోసమే కాకుండా ప్రాపంచిక విషయాలలో కూడా పట్టుసాధించాలని, తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించాలని అన్నారు. నిర్వాహకులు రంగసాయి మాట్లాడుతూ ఈ ప్రతిభ సాధించిన విద్యార్థులకు , వెంకటేశ్వర బదిర పాఠశాల విద్యార్థులకు రూ వెయ్యి చొప్పున భీమవరం ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ జి.రామకృష్ణంరాజు సహకారంతో నగదుతోపాటు ప్రశంసా పత్రం మేమెంటో ఆర్డీఓ చేతుల మీదుగా అందించామని తెలిపారు. జేవిఎల్ బి మున్సిపల్ హైస్కూల్ 582 (ఇద్దరు), పీఎస్ఎమ్ గర్ల్స్ హైస్కూల్ 581 (ఇద్దరు), చినరంగనిపాలెం హైస్కూల్ ఒకరు అందుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో జేవిఎల్ బి హెడ్మాస్టర్ ఇ.వి. శ్రీనివాస్, భీమవరం పట్టణ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గతంలో అభివృద్ధి చేస్తేనే గెలిపించండి

**విశాలాంధ్ర-పాలకోడేరు:** ఎన్నికల ప్రచారంలో ఉండి నియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి వేటుకూరి వెంకట శివరామరాజు (కలవపూడి శివ) దూసుకుపోతున్నారు. ఉండి నియోజకవర్గంలో వెనుకబాటును గుర్తు చేస్తూ తాను ఎమ్మెల్యేగా గెలిచి వచ్చిన వెంటనే చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై దృష్టి సారించి వాటిని పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నారు.ఉండి నియోజకవర్గంలో పాలకోడేరు మండలంలో కొండేపూడి గ్రామంలో కలవపూడి శివ పర్యాటించారు.సింహం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. .గెలిచిన వెంటనే చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. యువతకు ఉపాధి అవకాశాలతో పాటు స్థానికంగా నిలిచిపోయిన డ్రైనేజీ వ్యవస్థ,మంచినీటి

సమస్యతో పాటు అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఆయన వెంట మండలంలోని అభిమానులు యువతఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రచారం చేస్తున్న వ్యక్తిపై దాడి

**విశాలాంధ్ర -లింగపాలెం:** భోగోలులో టిడిపి తరపున ఎన్నికల ప్రచారం చేస్తున్న యస్. తిరుపతిస్వామి పై వరిగాంజి నాగరాజు దాడి చేశాడని ఫిర్యాదు రావడంతో ధర్మాజీగూడెం పోలీసులు కేసు నమోదు చేశారు. తనకున్న అనుమతితో ప్రచార రథంపై ఉండి మైక్ లో ప్రచారం చేస్తుండగా ఈదాడి జరిగిందని ఫిర్యాదుదారుడు ఆరోపించాడు. తనపై దాడి చేసి ప్రచార రథానికి ఉన్న టిడిపి అభ్యర్థుల ఫ్లెక్సీలను ధ్వంసం చేశాడని ఫిర్యాదులో తెలిపాడు.

## జగన్ పాలనలోనే సంక్షేమం

**విశాలాంధ్ర - గణపవరం:** ప్రజలకు మరింత మెరుగైన పాలన, సంక్షేమం అందాలంటే మరోమారు జగనన్నను సీఎం చేయాలని ఉంగుటూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. గణపవరం మండలం, కోమర్రు, దేవేపల్లి, మొయ్యేరు, గ్రామాలలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగనన్న ప్రభుత్వంలో జరిగిన మేలును ఇంటింటా వివరిస్తూ, ప్రజలకు మరింత సంక్షేమం , అభివృద్ధి ఫలాలు అందాలంటే మరోమారు జగనన్న ను సీఎం చేయాలని కోరారు. వైఎస్ఆర్ సిపి తరపున ఎంఎల్ఏ అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్ యాదవ్‌ను ఆశీర్వదించాలని ఇంటింటా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దండు వెంకటరామరాజు (అర్థవరం రాము) దేవరపు సోమలక్ష్మి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా ఎన్నికల ప్రచారం

**విశాలాంధ్ర-టి నరసాపురం:** టి నరసాపురం పంచాయతీలోని కృష్ణాపురం గ్రామంలో పోలవరం నియోజకవర్గం వైసిపి అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి, వైసిపి ఏలూరు పార్లమెంటు అభ్యర్థి కారు మూరి సునీల్ కుమార్ యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ వైసిపి శ్రేణులు ఇంటింటా వైసిపి ఎన్నికల మేనిఫెస్టోను వివరిస్తూ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూక్యా వేణుగోపాల్, భూక్యా వెంకటేశ్వరరావు, జరభల పూర్ణయ్య, శ్రీరాములు, జరబలరాజు, తేజావత్ చంద్రశేఖర్, తేజావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ అభ్యర్థి కామినేనిని గెలిపించండి

**విశాలాంధ్ర - ముదినేపల్లి :** రాష్ట్రాభివృద్ధికి ఎన్డిఎ కూటమి బిజెపి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ను గెలిపించాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని ఊటుకూరు , పొద్దుటూరు , వైవాక , వి రావిగుంట గ్రామాల్లో టిడిపి , జనసేన, బిజెపి నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కైకలూరు నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సంక్షేమ అభివృద్ధిని కాంక్షించే డాక్టర్ కామినేనికి అసెంబ్లీకి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. కేంద్ర సహకారంతో రాష్ట్రంలో మాజీ సీఎం చంద్రబాబు , జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లకు మద్దతిచ్చేందుకు ప్రజలు తమ ఓటును కమలం పువ్వు పై వేసి కామినేనిని గెలిపించాలని ఇంటింటా ఓటర్లకు సూపర్ సిక్స్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విటల్ రావు , నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ కొడాలి వినోద్, పోసిన పాండురంగారావు, జనసేన నాయకులు వీరంకి వెంకటేశ్వరరావు, బొంగు రవికుమార్, దావు నాగరాజు , నానాజీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరాచక పాలనకు చరమగీతం పాడాలి

**విశాలాంధ్ర-దెందులూరు :** దెందులూరు నియోజక వర్గాన్ని దోచుకుని, అవినీతి అక్రమాలతో ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెట్టి భౌతిక దాడులు చేస్తూ దెందు లూరులో వైసిపి చేసిన 5ఏళ్ల అరాచక పాలనకు ప్రజలంతా తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని ఎన్. డి.ఎ. కూటమి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ అన్నారు. మంగళవారం పెదవేగి మండలంలోని జగన్నాధపురం సహా పలు గ్రామాలలో విస్తృత స్థాయిలో ఎన్నికల ప్రచారం ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ గ్రామాలలోని ప్రతి వీధిలోకి వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుంటూ పరిష్కారానికి హామీ రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.


కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్,
కొసమట్టం సిటీ సెంటర్, ఫ్లోర్ నెం. 4 అండ్ 5,
టి.వి. రోడ్డు, కొట్టయమ్, కేరళ-686001

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.,

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా ఇక్కడ కొసమట్టం ఫైనాన్స్‌లో బంగారం మీద ఋణం, వడ్డీ కట్టక గడువు సమయం మించిపోయిన బంగారము క్రింద తెలుపబడిన జి.యల్.నెంబర్ల ప్రకారం బహిరంగంగా వేలం వేయుచున్నాము. ఈ వివరములు ముందే మేము మీకు రిజిష్టరు లెటర్స్ ద్వారా తెలిపియున్నాము. ఇదే వివరాలు ఏదైనా బ్రాంచిలో వేలము వేయుచున్నామో అదే బ్రాంచిలో జి.యల్.నెంబర్ల ప్రకారం నోటీసు బోర్డులో పెట్టడం జరిగింది.

బంగారం వేలం వేయు స్థలం : వేలం వేయు బంగారం వివరములు :

**పశ్చిమగోదావరి పరిధి : కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్**, తాడేపల్లిగూడెం బ్రాంచి, డోర్ నెం. 2-1-37, మొదటి అంతస్తు, కోస్టల్ఏరియా బ్యాంకు పైఅంతస్తు, కె.ఎన్.రోడ్, మెయిన్ రోడ్, తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా, పిన్: 534 001. **ఫోన్: 08818- 224423. తేది: 27-05-2024, సమయం: ఉదయం 9:30 గంటలకు.**

**ఏలూరు:** 8249 8254 8607 8630 8631 8656 8661 8677 8741 8746 9019 9023 9028 9031 9033 9034 9035 90379038 9045 9051 9052 9053 9054 9064 9065 9068 9075 9076 9083 9090 9092 9119 9128 9129 9134 9139 9144 9154 9165 9173 9186 9189 9190 9193 9198 9201 9204. **జంగారెడ్డిగూడెం:** 19293 19408 19409 19410 19413 19417 19438 19495 19682 19718 19754 19799 19867 19889 19901 19922 19930 19939 19960 19966 19971 19973 19974 19975 19977 20007 20032 20033 20035 20042 20069 20070 20071 20074 20076 20078 20081 20085 20086. **కొయ్యలగూడెం:** 14968 14975 14984 14995 15009 15021 15026 15027 15030 15033 15045 15048 15064 15076 15077 15085 15091 15092 15114 15125 15136 15147 15156 15161 15163 15165 15166 15171 15175 15181 15183 15195 15196 15233 15273 15282 15287 15292 15293 15296 15297 15298 15301 15309 15317 15318 15327 15331 15338 15344 15357 15358 15361 15362 15375 15378 15390 15399 15401 15410 15413 15422 15425 15429 15430 15444 15445 15446 15447 15448. **నిడదవోలు:** 12543 12596 12682 12686 12694 12695 12697 12707 12708 12711 12727 12733 12739 12740 12749 12770 12779 12787 12791 12793 12799 12806 12839 12860 12866 12877 12878 12885 12905 12911 12919 12944 12949. **పాలకొల్లు :** 6613 6690 6749 6756 6768 6769 6797 6800 6816 6817 6830 6840 6848 6852 6858 6866 6873 6883. **తాడేపల్లిగూడెం :** 10648 10688 10702 10745 10757 10758 10759 10760 10766 10769 10771 10773 10776 10777 10792 10801 10859 10862 10887 10902 10954 10962 10982 10983 10984 10985 10986 10987 11007 11026 11030 11036 11038 11046 11054 11065 11067 11070 11072 11082 11088 11089 11090 11092 11098 11117 11121 11128 11131 11164 11169 11185 11199 11206 11207 11208 11209 11210 11216 11232 11233 11234 11237 11239 11265 11282 11284 11285 11302 11317 11320 11321 11323 11326 11329 11335 11341 11352 11356 11357 11378 11379 11397 11402 11406 11414 11415 11416 11428 11435 11453 11455 11470 11471 11475 11476 11477 11478 11487. **తణుకు** 9186 10272 10284 10287 10319 10337 10338 10339 10340 10342 10347 10351 10394 10396 10403 10407 10412 10414 10418 10419 10420 10421 10422 10423 10428 10437 10447 10448 10455 10456 10457 10464 10472 10473 10491 10494 10511 10536 10549 10550 10559 10563 10564 10566 10594 10600 10610 10615 10623 10636 10638 10650 10670 10676 10683 10684 10691.

**నోట్: 1)** వేలంలో పాల్గొనదలచినారు రూ. 1,00,000/- కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ పేరుపైన ఆర్‌టిజిఎస్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఉ. **11.** గం. లోపు డబ్బు డిపాజిట్ చేయాలి. వేలం తరువాత ఎవరు డిపాజిట్ చేస్తారో వారికి డబ్బు వెనక్కి ఇవ్వబడును. **(2)** వేలానికి వచ్చినవారు గుర్తింపు కార్డు, లే రెసిడెన్స్ ప్రూఫ్ కచ్చితంగా తీసుకుని రావాలి. లిస్ట్‌లో వున్న మొత్తం బంగారం చెప్పినరోజు వేలం వెయ్యకపోతే మరుసటి రోజు ఆఫీసు పనిచేయు వేళల్లో బంగారు వేలం వేయడానికి, వేలం సమయాన్ని ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మార్చడానికి మా కంపెనీకి పూర్తి అధికారం ఉంది. వేలంలో బంగారం తీసుకున్న వారు 5 శాతం అదేరోజు కట్టాలి. ఒక వారం రోజులలో మిగతా నగదు కట్టి బంగారం తీసుకుని వెళ్ళాలి. తేదీ, స్థలం మార్పుటకు కంపెని వారికి సర్వహక్కులు కలవు. పూర్తి వివరాల కోసం **26-05-2024**వ తేదీ లోపు సంప్రదించగలరు. ఫోన్ : **0866-2435456**

తేది: **01-05-2024** విజయవాడ. ఆథరైజ్డ్ ఆఫీసర్, కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.

## స్వేచ్ఛగా ఎన్నికలు జరిగేందుకు అభ్యర్థులు సహకరించాలి

విశాలాంధ్ర-ఉంగుటూరు : స్వేచ్ఛగా, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేందుకు పార్టీలు, అభ్యర్థులు సహకరించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ కృష్ణకాంత్ పాఠక్ కోరారు.

ఎన్నికల ప్రక్రియ,నియమ నిబంధనలను, ఎన్నికల కోడ్ పై అభ్యర్థులకు ,వారి ప్రతినిధులకు ఉంగుటూరు తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం రిటర్నింగ్ అధికారి ఎన్ ఎస్ కె ఖాజావలి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్నికల సాధారణ పరిశీలకులు డా.కృష్ణకాంత్ పాఠక్ మాట్లాడుతు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే, చట్టప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఉల్లంఘనలపై సి-విజిల్ లేదా ఇతర మార్గాల ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని సూచించారు. ఏమైనా ఫిర్యాదులుంటే ఆర్ఓలకు గానీ లేదా నేరుగా తమకు గానీ(9154690377) ఫిర్యాదు చేయవచ్చునని చెప్పారు.

## శ్రీశ్రీ మరణం ప్రజా సాహిత్యానికి తీరని లోటు

విశాలాంధ్ర -భీమవరం: శ్రీ శ్రీ లాంటి గొప్ప సాహితీవేత్త ఎవరులేరని అరసం జిల్లా అధ్యక్షులు వేల్పుల నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్ అన్నారు. మంగళవారం భీమవరంలో అరసం, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో శ్రీశ్రీ 150వ జయంతిని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ శ్రీ చాందస వాదాన్ని వ్యతిరేకించారని, అరసం, విరసం వంటి ప్రధాన సాహిత్య సంస్థల్లో అధ్యక్షులుగా వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉంటూ ఎన్నో కవితలు గేయాలు వ్యాసాలు రాశారని గుర్తు చేశారు. ఆయన రాసిన ప్రతి పదం వెనుక ప్రజల గాథలు, బాధలు ఉన్నాయని అటువంటి శ్రీ శ్రీ మరణం ప్రజా సాహిత్యానికి తీరని లోటని వారన్నారు. సమాజంలోని చెడు రుగ్మతలను పారద్రోలాలంటే ప్రజా సాహిత్యమే దోహదపడుతుందని ఆ రూపంలోనే ఆయన సాహిత్యం నడిచిందని వారు అన్నారు. వస్తున్నాయి వస్తున్నాయి జగన్నాధ రథచక్రాలు వస్తున్నాయంటూ ఆయన చేసిన సాహిత్యానికి ఎంత కాలమైనా విలువలు ఉన్నాయని వారు అన్నారు. ఎన్నో సినిమాలకు అభ్యుదయ కరమైన పాటలు రాసి అటు సాహితీవేత్తల, ఇటు ప్రజల మెప్పుపొందారని అన్నారు. తొలుత కాటి వెంకటరత్నం ,బాబు శ్రీ శ్రీ గేయాలు ఆలా పించారు. కార్యక్రమంలో ఖాన్ బాషా, కాటి వెంకటరత్నం, ఎమ్మెస్ బాబు, నారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దాడులకు పాల్పడితే సహించం

విశాలాంధ్ర-లింగపాలెం: భోగోలులో టీడీపీ ప్రచార రథంపై వైసీపీ కార్యకర్తలు, నాయకులు దాడిచేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ఫ్లెక్సీలను చించి వేశారని టీడీపీ నాయకులు ఆరోపించారు. దీనిపై ప్రశ్నించిన టిడిపి నాయకుల పైదాడులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. భోగోలులో మంగళవారం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండించారు. వైసిపి నాయకులు అరాచకాలకు పాల్పడుతున్నారని అన్నారు. భోగోలులో జరిగిన సంఘటనపై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినట్లు వీరు తెలిపారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. టిడిపి మండల ఎస్సీసెల్ అధ్యక్షులు దాసిబాబు సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో జనసేన నాయకులు మాదాసి కృష్ణ, తెలుగుదేశంపార్టీ నాయకులు వేంపాటి సత్తిబాబు, రాప్రోలు రాము, బొంతుగిరి, రామకృష్ణ బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఇటు వంటి దాడులుచేస్తే చూస్తూ ఊరుకునేది లేదని వీరు హెచ్చరించారు.

## శ్రీ శ్రీకి నివాళులు

విశాలాంధ్ర-కామవరపుకోట: మహాకవి శ్రీశ్రీజయంతి సందర్భంగా కామవరపుకోటలోని పోలుపూరు ప్రజా కళాకారులు సాహితీ ప్రియులు సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు మహాకవి శ్రీశ్రీకి ఘన నివాళులర్పించారు. అభ్యుదయ రచయితల సంఘం వ్యవస్థాపకులైన శ్రీశ్రీ పలు గ్రంథాలు పాటలు, చలనచిత్ర గీతాలు జానపదాలను మేల్కొల్పే జానపద గీతాలు శ్రీశ్రీ కలంతో జాలువారిన మహాప్రస్థానం లాంటి ఎన్నో మహా గ్రంధాలు చదివి దేశవ్యాప్తంగా ఉన్న యువత లో చైతన్య రగిలించి తన రచన ద్వారా స్పందించిన అనేకమంది అభ్యుదయ రచయితల సంఘ సభ్యులుగా చేరి అభ్యుదయ భావాలతో సామాజిక సేవకు స్ఫూర్తి ఇచ్చిన శ్రీ శ్రీ కి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజానాట్యమండలి గౌరవ అధ్యక్షులు ప్రముఖ బుర్రకథ కళాకారులు సబ్బి కనకరాజు, ప్రజానాట్యమండలి ఏలూరు జిల్లా సబ్ కమిటీ కన్వీనర్ టీవీఎస్ రాజు, జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ఆర్ కృష్ణ బాబు, బుర్రకథ కళాకారులు వీరమల్ల సత్యనారాయణ విభూతి రాజేశ్వరి, సాయిన రాఘవమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సాయిన కనకరాజు, సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు తమ్మిశెట్టి సత్యనారాయణ, ట్రస్ట్ చైర్మన్ నిర్మల మధుసూదనరావు, వర్ధమాన సినీ నటుడు తిరుపతి రమేష్ బాబు తదితరులు మహాకవి శ్రీశ్రీకి ఘన నివాళులర్పించారు.

## టొయోటా రూమియన్ విడుదల

విశాలాంధ్ర-భీమవరం: టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టీకేఎం), ఈరోజు అధికారికంగా టొయోటా రూమియన్ యొక్క కొత్త గ్రేడ్ జీ - ఏ టీ ధరతో పాటు ఈ- సీ ఎన్ జీ బుకింగ్‌లను తిరిగి తెరిచినట్లు అధికారకంగా ప్రకటించింది. కొత్తగా విడుదల చేసిన జీ - ఏ టీ వేరియంట్ దాని సాటిలేని స్థలం , సౌకర్యం, అద్భుతమైన ఇంధన సామర్థ్యం, ఆకర్షణీయమైన మరియు ప్రీమియం బాహ్య డిజైన్‌తో రూమియాన్ యొక్క మార్కెట్ ఆమోదాన్ని మరింత పెంచుతుందని భావిస్తున్నారు. టికేయం యొక్క తాజా ఆఫరింగ్ ను అత్యంత ఆకర్షణీయమైన ఎక్స్-షోరూమ్ ధర రూ. 13,00,000. డెలివరీలు మే 5 నుండి ప్రారంభమవుతాయని భావిస్తున్నారు. వినియోగదారులు రూ. 11,000 బుకింగ్ రుసుముతో ఏదైనా అధీకృత డీలర్‌షిప్ లలో లేదా ఆన్‌లైన్‌లో వాహనాన్ని బుక్ చేసుకోవచ్చు. టికేయం వైస్ ప్రెసిడెంట్ - సేల్స్ అండ్ స్ట్రాటజిక్ మార్కెటింగ్ , శబరి మనోహర్ మాట్లాడుతూ టొయోటా రూమియన్ లైనప్‌కి కొత్త గ్రేడ్‌ను జోడించడానికి మేము సంతోషిస్తున్నామన్నారు. జీఏటీ వేరియంట్ బుకింగ్‌లు ఇప్పుడు తెరవబడ్డాయన్నారు. ఆగస్ట్ '23లో విడుదల చేసినప్పటి నుండి, టయోటా రూమియన్ కస్టమర్‌లలో ఉత్సాహాన్ని సృష్టించిందన్నారు. ఆరోగ్యకరమైన బుకింగ్‌లకు దారితీసింది అని అన్నారు

## మేడే వేడుకలకు తణుకు ముస్తాబు

విశాలాంధ్ర - తణుకు: మేడే సందర్భంగా తణుకు పట్టణంలో ఏఐటీయూసీ తోరణాలు కట్టి సుందరంగా అలంకరించారు. ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు, సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, ఏఐ టీ యూసీ నాయకులు బొంగు శ్రీరామ్మూర్తి, గుమ్మడి ఏడుకొండలు, దారబాల రమణ, బుగతా గోవింద్, వీరవల్లి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

### పూర్తి చేస్తాం (1వ పేజీ తరువాయి)

తెలిపారు. ఎన్డీఏ కూటమి దెందులూరు నియోజకవర్గం అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కృష్ణ కెనాల్ నుండి వ్యర్థం కలవడంతో మలినమైన నీరును ప్రజలు తాగాల్సిన దుస్థితి ఏర్పడిందని పట్టిసీమ ద్వారా తాగునీరు సాగునీరు నియోజకవర్గానికి అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తనను ఎంపీగా గెలిపిస్తే నియోజకవర్గంలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ బహిరంగ సభలో ఎన్.డి.ఎ. కూటమి నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

### వన్నె తెచ్చేలా విధులు (1వ పేజీతరువాయి)

పరిశీలకునికి జిల్లాలోని వివిధ పర్యవేక్షణ బృందాల పనితీరును వివరించారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు, జిల్లా ఎన్నికల నియంత్రణ కేంద్రం (కంట్రోల్ రూమ్), రాజకీయ ప్రచారానికి సంబంధించిన అనుమతుల వివరాలు, జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళిక కార్యకలాపాలు, ఎన్నికల సంబంధిత ఇతర అంశాలపై వివరించారు. ఆయా ఆధారాలు ఆధారంగా ఆయా వ్యయాలను అంచనా వేస్తున్నట్లు తెలిపారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అజిత వేజెండ్ల ఎన్నికల కోసం చేసిన భద్రత ఏర్పాట్లను వివరించారు.

జిల్లా సరిహద్దుగా ఏర్పాటు చేసిన ఐదు చెక్ పోస్టులు గురించి, వాటి పనితీరు, సిబ్బంది గురించి వివరించి ఇప్పటి వరకూ సీజ్ చేసిన నగదు, మద్యం, బంగారం, గంజాయి వంటి వాటి వివరాలు, నమోదు చేసిన ఎఫ్.ఐ.ఆర్ ల గురించి తెలిపారు. ఈ సమావేశంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిజి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గ పోలీస్ అబ్జర్వ్ శైలేష్ కుమార్ సిన్హా, ఏలూరు రేంజ్ ఐజి జి.వి.జి అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, అడిషనల్ ఎస్పీ సెబ్ ఎటీవీ రవికుమార్, జిల్లాలోని పోలీస్ అధికారులు, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ కె.సంగీత్ మాధూర్, ఎలక్షన్స్ సూపరింటెండెంట్ సి.హెచ్ దుర్గాప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ ఎం.సన్యాసిరావు, వివిధ బృందాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


### గ్రామ పంచాయతీ కార్యాలయం - పెదగొన్నూరు

టెండరు ప్రకటన ముదినేపల్లి మండలం

ఆర్.ఓ.సి.నెం.05/2024 తేది : 30-04-2024

ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, పెదగొన్నూరు గ్రామ పంచాయతీకి 2024-2025 సంవత్సరమునకు అనగా ది. 01-04-2024 నుండి 31-03-2025 వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు ది. 3-5-2024వ తేది ఉదయం 11.30 గం॥ల నుండి 12.30 గం॥ల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయములో పంచాయతీ కార్యదర్శి వారివద్దగానీ లేదా వారి అనుమతి పొందిన వారివద్దగాని స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 2.00 గం॥లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనివేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

| వ | పని వివరము | పని కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1 | మంచినీటి సరఫరా (3) వ్యక్తులు | 1-4-2024 నుండి 31-3-2025 వరకు | రూ. 1000/-లు లేదా తత్సమానమైన |
| 2 | పారిశుద్ధ్య పనులు (1) వ్యక్తి | 1-4-2024 నుండి 31-3-2025 వరకు | రూ. 1000/-లు లేదా తత్సమానమైన |
| 3 | ఎలక్ట్రీషియన్ (1) ఒక వ్యక్తి | 1-4-2024 నుండి 31-3-2025 వరకు | రూ. 1000/-లు లేదా తత్సమానమైన |

గమనిక : 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) గ్రామ పంచాయతీ నిధులను బట్టి చెల్లింపులు జరుపబడును. 3) టెండర్లు నిర్వహించుటకు (లేదా) రద్దు చేయుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.

సం/- టి. శిరీష సర్పంచ్

సం/- జె.గిరిజ పంచాయతీ కార్యదర్శి

## అంతర్జాతీయ చదరంగ పోటీలలో విజేతగా తన్మయి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : పట్టణానికి చెందిన దివ్యాస్ మాస్టర్స్ చెస్ అకాడమీ ప్లేయర్ మేడిచర్ల తన్మయి విజయవాడలో ప్రతిష్టాత్మకంగా జరిగిన అంతర్జాతీయ స్థాయి రేటింగ్ చెస్ టోర్నమెంటులో అండర్ 15 బాలికల విభాగంలో తృతీయ స్థానాన్ని పొంది విజేతగా నిలిచినట్లు దివ్యాస్ మాస్టర్స్ చెస్ అకాడమీ చెస్ కోచ్, డైరెక్టర్ అయినపర్తి సరళ మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం తన్మయిని చెస్ అకాడమీ కోచ్, డైరెక్టర్ ఎ.సరళ మాధవి, రోటరీ సభ్యులు ఎ.చంద్రశేఖర్, జవ్వాజి ఉమా వెంకటేష్, కే ఎస్ ఆర్ కల్చరల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి తిప్పాబొట్ల రామకృష్ణ, తల్లిదండ్రులు, పలువురు ప్రముఖులు, ప్లేయర్లు ప్రశంసించారు.

రానున్న కాలంలో మరిన్ని చెస్ టోర్నమెంట్ లలో ఉత్తమ ప్రతిభ కనబరిచి దేశానికి,పుట్టిన ఊరికి, తల్లితండ్రులకు,చెస్ అకాడమీ వారికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు.

## ఓటర్లకు అవగాహన కోసం మోడల్ పోలింగ్ కేంద్రం

**విశాలాంధ్ర - సీతానగరం :** మోడల్ పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు అవగాహన. మండలంలోని చినకొండేపూడి గ్రామ పంచాయితీ పరిధిలో సొసైటీ భవనం పక్కన ఉన్న ప్రభుత్వ పాటశాలలో మంగళవారం ఇన్‌చార్జి తహశీల్దార్ మూర్తి, అర్ఐ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన నిమిత్తం మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అతి విలువైన శక్తి వంతమైన ఆయుధం ఓటు హక్కు అని, ప్రతీ ఒక్కరూ బాధ్య తతో తమ ఓటు హక్కును వినియోగించుకొని మన దేశ, రాష్ట్ర అభివృద్ధికి పూర్తి స్థాయిలో బాధ్యత వహించాలని కోరారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగించుకోవాలని కోరారు. విఆర్ఓలు రమేష్,విఆర్ఏలు పాల్గొన్నారు.

## ఆసరా నగదు మంజూరుపై ఎంపీటీసీల నిలదీత...

**విశాలాంధ్ర - పెరవలి :** నాలుగో విడత ఆసరా నిధుల మంజూరుపై అధికారులను పలువురు ఎంపీటీసీలు నిలదీశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద యంపిపి కార్చర్ల సీతారామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు ఆయా శాఖలకు చెందిన కార్యక్రమాలను వివరించారు.ఈసందర్భంగా ఏపియం నాగరాజు మాట్లాడుతూ మండలంలో గల 53 గ్రామ సంఘాలకు గాను 856 గ్రూపులకు నాలుగో విడత ఆసరా రుణమాఫీ నగదు జమ అవ్వగా కాపులకు సంబంధించి 550 గ్రూపులకు ఆసరా నగదు మంజూరు కాలేదన్నారు.దీనిపై మహిళా ఎంపీటీసీలు కోటిపల్లి దేవికారాణి రాపాక ప్రమీలలు ఏపియంను అధికారులను నిలదీశారు. దీనితో ఏపిఎం వివరణ ఇస్తూ ప్రభుత్వం నుండి నిధులు రావాల్సి ఉందన్నారు. వచ్చిన వెంటనే జమవుతాయని తెలిపారు.ఎంపీటీసీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆసరా నగదు మంజూరు అయిన సంఘాలకు కూడా కొన్ని బ్యాంకుల నుండి మహిళల సొంత ఖాతాలకు జమచేయలేదని అన్నారు. అందుకు కారణం గుర్తించి వెంటనే ఖాతాలలో జామచేసే విధంగా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## యోగ, షటిల్ సభ్యులతో ఎమ్మెల్యే

**విశాలాంధ్ర - అనపర్తి :** స్థానిక జిబిఆర్ వాకింగ్ యోగ, షటిల్ కోర్ట్ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్య నారా యణ రెడ్డి మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్తి రాబోయే ఎన్నికల్లో తనకు మద్దతిచ్చి మంచి మెజారిటీతో గెలి పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్ రెడ్డి, సబ్బెళ్ళ నారా యణ రెడ్డి , సాయి రామా రెడ్డి, సత్తిబాబు (బియ్యం కొట్టు ), పావని దొర, జి ఎస్ సత్తి రామారెడ్డి, ప్రభశ్రీను, శ్రీనివాస రెడ్డి, బుల్లిరెడ్డి, రాజేష్ ఉన్నారు.

## ధృవ పత్రాలు జారీచేయండి...

**- ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు**

**- పిల్లల భవిష్యత్తు ఏమవుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన**

**- సాధారణ పరిపాలనకు ఆటంకం కలుగకుండా సర్టిఫికెట్లు ఇవ్వాలి**

**విశాలాంధ్ర - అనపర్తి :** రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికారులందరూ ఎన్నికల విధుల్లో తల మొనకలై ఉండడంతో విద్యార్థులతో పాటు అనేకమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులకు అవసరమైన కుల, ఆదాయ ఈడబ్ల్యూఎస్ తదితర ధృవపత్రాలు , ఎవరైనా మృతి చెందితే ఆ కుటుంబానికి అవసరమైన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు (ఎఫ్ఎంసి) ఇంకా ఎన్నో ముఖ్యమైన పనులు ముందుకు జరగక సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా విద్యార్థుల విద్యా భవిష్యత్తు ఏమవుతుందోనని తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా నూతన విద్యా సంవత్సరం ప్రారంభ సమయం ఎంసెట్, నీట్ వంటి ప్రవేశ పరీక్ష దరఖాస్తుల సమయంలో కుల, ఆదాయ, ఈ డబ్ల్యూ ఎస్ ధ్రుపత్రాలు పొందుపరచవలసి ఉన్నప్పటికీ ఆ ధృవపత్రాలు మంజూరు చేయకపోవడం వల్ల విద్యార్థులకు ఉన్న వెలుసుబాటులను ఉన్నత విద్యా అవకాశాలను కోల్పోయే ప్రమాదం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంసెట్ దరఖాస్తులకు మార్పులు చేర్పులకు సైతం మే మూడవ తేదీ ఆఖరు కావడంతో ఆయా ధ్రుపత్రంలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఇప్పటికీ ఆయా ధృవ పత్రాలు లభించక అయోమయానికి గురవుతున్నారు.ఇకనైనా జిల్లా కలెక్టర్,రెవిన్యూ అధికారులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సాధారణ పరిపాలనకు ఆటంకం కలుగకుండా విద్యా ర్థులకు అవసరమైన ధ్రువపత్రాలు మంజూరు చేసేందుకు కృషి చేయాలని పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించాలి

**- అభ్యర్థుల సమావేశంలో పరిశీలకులు కమల్ కాంత్ సురోచ్**

**విశాలాంధ్ర - గోపాలపురం :** ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అభ్యర్థులు విధిగా పాటించాలని ఎన్నికల పరిశీలకులు కమల్ కాంత్ సురోచ్, గోపాలపురం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేఎల్ శివజ్యోతి తెలిపారు. మంగళవారం స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో గోపాలపురం ఎస్సీ అసెంబ్లీ నియోజక వర్గ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులతో సమావేశం నిర్వహించి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గోపాలపురం రిటర్నింగ్ అధికారి కే ఎల్ శివ జ్యోతి మాట్లాడుతూ, సోమవారం నామినేషన్ల స్క్రూటిని ఉపసంహరణ అనంతరం 10 మంది అభ్యర్దులు పోటిలో ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే పోటిలో నిలిచిన అభ్యర్థులకు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి అందజేశామన్నారు. ఖర్చులకి సంబంధించి ఏ రోజు ఖర్చులు ఆరోజు జవాబుదారీతనం కలిగి ఉండేలా ఆర్వో సంతకం తో కూడిన రిజిస్టర్ అందచేశామని, సంభందిత ఖర్చులను ఎప్పటి కప్పుడు అకౌంటింగ్ బృందాలతో నిర్ధారణ చేసుకోవాలన్నారు. ర్యాండమైజేషన్, హెూం ఓటింగు, పొలింగ్ సిబ్బంది కి పోస్టల్ బ్యాలెట్, మైక్రో అబ్జర్వర్స్, అత్యవసర సేవలు నిర్వహించే వారికి ఏ ఏ రోజుల్లో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ఉంటుందో సమాచారం అందించి రశీదు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా కమల్ కాంత్ సరోఛ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పోటిలో ఉన్న అభ్యర్థులు ఖచ్చితంగా పాటించాలని కోరారు. అనుమతులకు లోబడి అసెంబ్లి నియోజక వర్గ పరిధిలోనే పర్యటనలు ఉండాలని కోరారు. నియోజక వర్గ సాధారణ ఎన్ని కల పరిశీలకులుగా ధవళేశ్వరం కాటన్ గెస్ట్ హౌస్ లో ఉదయం 9 నుంచి 10 వరకు మే 12 వ తేదీ వరకు రాజకీయ పార్టీలకు, ప్రజలకి అందు బాటులో ఉంటామని తెలియచేశారు. ఎన్నికలకి సంబంధించిన ఎటువంటి ఫిర్యాదులనైనా నేరుగా అందచెయ్యా వచ్చునని, లేదా ఫోన్ నంబర్ 8977935106 కు ఫోను ద్వారా ఫిర్యాదు చేయవచ్చుని ఆయన తెలియ చేశారు. వ్యయ పరిశీలకులు రోహిత్ నగర్ మాట్లాడుతూ, ఖర్చుల విషయంలో ఖచ్చితత్వం పాటించాలని స్పష్టం చేశారు. అభ్యర్థులకు నిర్దేశించిన విధంగా ఖర్చులు 40 లక్షలకు మించకుండా చూసుకోవాలి అని పేర్కొన్నారు. విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించి, ఆయా అభ్యర్థులు ఖాతాలో ఖర్చులుగా చూపిస్తామని అన్నారు. సమావేశంలో తహశీల్దార్ వనజాక్షి, ట్రైనీ డిప్యూటి కలెక్టర్ సువర్ణ, అభ్యర్థులు పాల్గొన్నారు.

## సమర్ధవంతంగా ఎన్నికల విధులు

**ఆర్వో జే వెంకటరావు ఆదేశం**

**ఓపిఓలకు ఒకరోజు శిక్షణ**

**విశాలాంధ్ర - కాకినాడ :** రానున్న ఎన్నికలను సమర్థవంతంగా, సజావుగా నిర్వహించడంలో విధుల్లో ఉన్న సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే వెంకటరావు పేర్కొన్నారు. స్థానిక పిఆర్ ప్రభుత్వ కళాశాల ఆవరణలో సోమవారం ఓపిఓలకు ఎన్నికల విధులపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎన్నికల విధుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఈవీఎం, వివి ప్యాట్ల నిర్వహణ సహా వివిధ అంశాలపై మాస్టర్ ట్రైనర్లు వీరికి శిక్షణ ఇచ్చారు. ఎన్నికలకు ముందు రోజు, ఎన్నిక జరిగే రోజున తీసుకోవలసిన జాగ్రత్తలు, ఇతర అంశాలపై ఓపిఓలకు అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆర్వో వెంకటరావు మాట్లాడుతూ ఎటువంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా విధులు నిర్వర్తించి ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో క్రియాశీల కంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిష నర్ గుంటూరు శేఖర్, ఇతర ఎన్నికల అధికారులు, ట్రైనర్లు పాల్గొన్నారు.

**నీటి సమస్య పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్**

ప్రస్తుత వేసవిలో ఎక్కడైనా మంచినీటి సమస్య ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే వెంకటరావు ప్రజలను సూచించారు. కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ జే నివాస్ ఆదేశాల మేరకు వేసవిలో ప్రజలకు నీటి ఎద్దడి ఏర్పడకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏ ప్రాంతంలోనైనా నీటి సమస్య ఎదురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1800 4255 990 నెంబర్‌కు కాల్ చేయాలని కమిషనర్ సూచించారు.

## బొబ్బర్లంకలో చిర్ల జగ్గిరెడ్డి ఎన్నికల ప్రచారం

**విశాలాంధ్ర - ఆత్రేయపురం :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి ఆత్రేయపురం మండలం బొబ్బర్లంక గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్ళి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో అర్హత ఉన్న ప్రతీ ఇంటికీ సంక్షేమ పథకాలు అందించామని, గత పాలకులలా ప్రజలను మోసం చెయ్యకుండా అభివృద్ధి చేసి చూపించామని, వచ్చే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై మీ రెండు ఓట్లు వేసి ఎంపిగా రాపాక వరప్రసాద్‌ని, మరలా ఎమ్మెల్యే గా చిర్లను అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మరలా ఏర్పాటు చేసిన వెంటనే వాలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు ప్రజల గడప వద్దకే అందిస్తామని, అర్హత ఉండి ఇండ్ల స్థలాలు పొందని లబ్దిదారులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు కూడా నిర్మిస్తామని తెలియచేసారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ బొబ్బర్లంక గ్రామంలో జగనన్న ప్రభుత్వంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు నేరుగా సుమారు 12 కోట్ల 69 లక్షల రూపాయలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా సుమారు 1 కోటి రూపాయలు కలిపి మొత్తం బొబ్బర్లంక గ్రామంలో సుమారు 13 కోట్ల 69 లక్షల రూపాయలు నిధులు కేటాయించారని తెలియచేశారు. జగనన్న ప్రభుత్వానికే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరల పట్టం కట్టాలని కోరారు.

# అవగహన లేకుండా మాట్లాడుతున్న పవన్...

**పిఠాపురంలో ఓడించకపోతే పేరు మార్చుకుంటా : ముద్రగడ**

**విశాలాంధ్ర - జగ్గంపేట, కిర్లంపూడి :** రాష్ట్రం చంద్రబాబు తాత జాగీరు కాదనే విషయాన్ని పవన్ తెలుసుకోవాలని మాజీ మంత్రి, వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం అన్నారు. కిర్లం పూడి ముద్రగడ నివాసంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. పవన్‌కళ్యాణ్ తనపై తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని, విషయం మీద అవగాహన లేక, తెలుసుకోవడానికి ఖాళీ లేక అటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. తుని రైలు దహనం జరిగినప్పుడు నీ పక్కన ఉన్న నెహ్రూ వైసీపీలోనే ఉన్నారన్న విషయాన్ని ముద్రగడ గుర్తు చేశారు. తుని రైలు సంఘటనకి చంద్రబాబు కారణం అన్న విషయాన్ని పవన్ తెలుసుకోవాలన్నారు. నన్ను తీహార్ జైలుకి పంపించాలని చంద్రబాబు ప్రయత్నం చేసా రని ఆరోపించారు. నేను చవటను, దద్దమ్మను ఒప్పుకుంటాను మరి నువ్వెం దుకు కాపుల కోసం రోడ్డు ఎక్కలేదని మండిపడ్డారు. కాపు ఉద్యమానికి ఎందుకు మద్దతు ఇవ్వలేదని ప్రశ్నించారు. వైసీపీ కాపు ఎమ్మెల్యేలను తిట్టడానికి హక్కు ఎక్కడ ఉందన్నారు. అసలు పవన్ కళ్యాణ్ అడ్రెస్ ఏంటి, ఎక్కడ పుట్టారు అని ప్రశ్నించారు. తెలంగాణలో మీరు పెట్టిన అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలిచారు కదా అంటూ హేళన చేశారు. సినిమాలలో నటించండి, రాజకీయాలలో కాదన్నారు. ఎమ్మెల్యే పదవి కోసం హైదరాబాద్ నుంచి పిఠాపురం పారిపోయి రావడం జరిగిందని, జిల్లా ప్రజలు వెర్రివారిలా కనిపిస్తున్నారా అని ప్రశ్నించారు. పవన్‌ను పిఠాపురం ప్రజలు ఓడించకపోతే నా పేరు పద్మనాభం కాదు పద్మనాభ రెడ్డిగా మార్చుకుంటానని సవాల్ విసిరారు. త్వరలో పవన్ పార్టీ ఫ్యాకప్ అవుతుందని జ్యోసం చెప్పారు. ఈ మీడియా సమావేశంలో ముద్రగడ తనయుడు గిరిబాబు, గౌతు స్వామి, గణేశుల లక్ష్మణరావు, గోపు చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ముద్రగడ.. పేరు మార్చుకునేందుకు సిద్ధంగా ఉండు ..

- పిఠాపురంలో పవన్ గెలవడం ఖాయం
- జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల



విశాలాంధ్ర - జగ్గంపేట : పిఠాపురంలో పవన్ గెలవడం ఖాయమని ముద్రగడ పద్మనాభం పేరు మార్చుకోవడానికి సిద్ధంగా ఉండాలని జన సేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామ స్వామి సవాల్ విసిరారు. జగ్గంపేటలో మంగళ వారం ఆయన మీడియా సమావేశం నిర్వహిం చారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్‌ను ఓడించి పంపుతామని, పవన్ గెలిస్తే పేరు మార్చుకుం టానని ముద్రగడ అనడంపై రామస్వామి స్పందిం చారు. ముద్రగడ పేరే మార్చుకుంటారా కులం కూడా మార్చుకుంటారా అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ ఏంటో, ఆయన చేసే సేవలు ఏంటో పిఠా పురం నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. పిఠా పురంలో పవన్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు. అలాగే మొన్నటి వరకు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా ఉండే పాఠంశెట్టి సూర్యచంద్ర స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడంపై రామస్వామి స్పందించారు. దేశ విదేశాల్లో ఉన్న జనసేన, పవన్ అభిమానుల పంపిన సొమ్ములతో కార్యక్రమాలు చేశారన్నారు. ఆ సొమ్ములకు సమా ధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అధికార పార్టీతో కుమ్మక్కై ఆ పార్టీ నాయకులు ఇచ్చిన డబ్బులతో ఇప్పుడు పోటీ చేస్తున్నారన్నారు. జనసేన ను దెబ్బ తీయాలని అధికార పార్టీ జనసేన వ్యతిరే కులకు గాజు గ్లాస్ గుర్తులు వచ్చేలా చేసిందన్నారు. సూర్యచంద్రకి అభిమానులు ఉంటే గాజు గ్లాస్ గుర్తు కాకుండా వేరే గుర్తుపై పోటీ చేస్తే ఎంత మంది అభిమానులు ఉన్నారో ఎంతమంది ఓటర్లు ఉన్నారో తెలిసి పోతుందన్నారు. ఆ విధంగా పోటీ చేయాలని సూర్యచంద్రకు రామస్వామి సవాల్ విసి రారు. ఈ సమావేశంలో ప్రత్తిపాడు, జగ్గంపేట జన సేన పార్టీ ఇన్చార్జిలు వరుపుల తమ్మయ్య బాబు, తుమ్మలపల్లి రమేష్, జిల్లా కార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్, కిర్లంపూడి, జగ్గంపేట మండల పార్టీ అధ్యక్షులు ఉలిసే రాజు, రామకృష్ణ ఉన్నారు.

## అధికారుల తీరుపై మండల సమావేశం అసంతృప్తి

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రం కపిలేశ్వరపురం గ్రామంలోని మూడు నెలలకు ఒకసారి జరిగే సాధా రణ సమావేశం ఎన్నికల కోడ్ కారణం గా జిల్లా కలెక్టర్ అనుమతితో మంగళ వారం జరిగింది. ఎంపీపీ మేడిశెట్టి సత్య వేణి దుర్గారావు అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో తమ శాఖల ప్రగతి పై పలువురు అధికారులు సమీక్షిం చారు. విద్యాశాఖ, ఐసిడిఎస్ శాఖల పనితీరు పై అచ్యుతాపురం ఎంపీటీసీ పలివెల మధు తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. అంగర మెయిన్ రోడ్డులో విద్యుత్తు తీగలు వ్రేలాడు తున్నాయని ఎన్ని సార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా పరిష్కారం కాలేదని అంగర ఎంపిటిసి అద్దాల శ్రీనివాస్ వాపోయారు. కేదార్లంక ఎంపీటీసీ యర్రంశెట్టి నాగేశ్వర రావు, అంగర సర్పంచ్ వాసా కోటేశ్వర రావు తదితర స్థానిక ప్రజా ప్రతినిధులు పలు సమస్యలు లేవనెత్తారు. పరిపాలన అధికారి ప్రకాష్, హౌసింగ్ ఏ ఈ మూర్తి, పంచాయితీ రాజ్ జేఈ రాఘవులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఆరోపణలు నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తా

స్వతంత్ర అభ్యర్థి పరమట శ్యాం కుమార్

విశాలాంధ్ర - అమలా పురం : తాను వైకాపా అభ్యర్థి పినిపే విశ్వరూప్‌తో కుమ్మక్కయ్యానని, మిధున్ రెడ్డి నుండి డబ్బులు తీసుకు న్నానని తనపై ప్రత్యర్థులు చేస్తున్న ఆరోపణలు నిరూ పిస్తే శాశ్వతంగా రాజకీయాల నుండి తప్పుకుంటానని అమలాపురం నియో జకవర్గ స్వతంత్ర అభ్యర్థి పరమట శ్యామ్ కుమార్ సవాల్ విసిరారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మేధా గార్డెన్‌లో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్ కుమార్ మాట్లాడుతూ 29 సంవత్సరాలు నుండి తెలుగుదేశం పార్టీకి సేవ చేశానని, 5 సార్లు పార్టీ టికెట్ విషయంలో నన్ను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు అందరి సహకారంతోనే నామినేషన్ దాఖలు చేసాను, అన్ని పార్టీలు నుండి అన్ని కులాలు నుండి మతాలు నుండి ఆయనకు పూర్తి మద్దతు ఉందన్నారు. నిజంగా చితశుద్ధి ఉంటే నిరూపించాలని సవాల్ విసిరారు. అమలాపురం నియోజకవర్గం నుండి ప్రజలు నాకే పట్టం కట్టబో తున్నారని అన్నారు.ఈ సమావేశంలో యాళ్ల జగ్గారావు, ఇంటిపల్లి నాగ బాబు, బుద్దిగ శ్రీను, తొత్తరముడి సాయి, భీమా మహేష్ పాల్గొన్నారు.

## అలుపెరగని నాయకుడు సాయిరాజ్

విశాలాంధ్ర - అమలాపురం : ఏ ఎజెండా లేకుండా జెండా చూసి పులకరించి పోయే నేత వేగిరాజు సాయిరాజు. ఏడు పదులు దాటినా కోనసీమ వ్యాప్తంగా వైసీపీ అభ్యర్థులు ప్రచారంలో ప్రతిరోజు పాల్గొంటు న్నారు. అమలాపురానికి చెందిన వేగిరాజు కాంగ్రెస్ పార్టీలో ఆదినుంచి పని చేశారు. ప్రధాన పార్టీ నాయకులు కోనసీమకు ఎవరు వచ్చినా ఒక కిరటం, శాలువా, పెద్ద దండతో సాయి రాజ్ ప్రత్యక్షమయ్యే వారు. ఇప్పటి వరకు సాయిరాజ్‌కు పార్టీ సరైన ప్రాతినిధ్యం ఇవ్వలేదు. అయినప్పటికీ తాను పార్టీలో వెనుక ఉన్నప్పటికీ పార్టీ జెండా పట్టుకుని ముందుకు వెళ్లడం ఒక్కటే తెలుసు అంటారు. అందరినీ నవ్వుతూ పలకరించే వేగిరాజు సాయి రాజు అజాత శత్రువుగా అందరి మనిషిగా అందరి నోళ్ళలో నానుతూనే వుంటారు.

## స్వతంత్ర అభ్యర్థి సూర్యచంద్రకు గాజుగ్లాసు గుర్తు ఖరారు



విశాలాంధ్ర - జగ్గంపేట : ఆత్మాభిమానాన్ని చంపుకోలేక స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేస్తే దేవుడు కరుణతో గాజు గ్లాస్ గుర్తు నాకు రావడం జరిగిందని కూటమి రెబల్ అభ్యర్థి పాఠంశెట్టి సూర్యచంద్ర తెలిపారు. నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న సూర్యచంద్రకు గాజు గ్లాస్ గుర్తు కేటా యింపు ఖరారవడంతో మంగళవారం ప్రచారం నిర్వహించేం దుకు గోక వరం మండలం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లా డుతూ జనసేనలో ఐదు సంవత్సరాల నుండి సేవ చేశానని అన్నారు. అయితే పొత్తులో భాగంగా టిడిపి అభ్యర్థిగా జ్యోతుల నెహ్రూ సీటు కేటాయించా రన్నారు. పార్టీ కాని, పొత్తులో సీటు సాధించిన నెహ్రూ కానీ తనను కలిసి పని చేద్దామని పిలవక పోవడంతో ఆత్మాభిమానం చంపుకోలేక స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి చేశానని అన్నారు.

## బార్ అసోసియేషన్ ఎన్నికలు ప్రశాంతం

విశాలాంధ్ర - ఆలమూరు : మండల కేంద్రమైన ఆలమూరులో బార్ అసోసియేషన్‌లో 2024-25 సంవత్స రానికి కార్యవర్గ ఎన్నికలు మంగళ వారం ప్రశాంతంగా జరిగాయి. ఒక అధ్యక్ష పదవికి మినహా మిగిలిన కార్య వర్గ సభ్యులను న్యాయవాదులు ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఆలమూరు బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి అయితే న్యాయవాది కెవివి సాయిరాం, మరో న్యాయవాది జొన్నపల్లి సత్యనారాయణ, మరో న్యాయవాది కప్పల సునీల్ కుమార్‌లు నామినేషన్ వేసి పోటీ పడ్డారు. స్థానిక బార్ అసోసియేషన్‌లో ఎన్నికల అధికారి అంగర బిందు మాధవరావు పర్యవేక్షణలో ఈ ఎన్నికలు 11 మంగళవారం ఓట్లతో న్యాయవాది జె సత్యనారాయణ అధ్యక్షులుగా విజయం సాధించారు. వీరితో పాటు ముందుగా వైస్ ప్రెసిడెంట్ వి నరసింహమూర్తి, సెక్రటరీ సిహెచ్ సతీష్, జాయింట్ సెక్రటరీ జి రాజశేఖర్, ట్రెజరర్ బీవీ ప్రసన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బార్ అసోసియేషన్‌లో మొత్తం 53 మంది సభ్యులుండగా 49 మంది న్యాయవాదులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే సీనియర్, జూనియర్ న్యాయవాదులు ఓటింగ్‌లో పాల్గొని ఎన్నికల్లో విజయం సాధించిన కార్యవర్గం సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నిక కావడానికి సహకరించిన న్యాయవాదులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ బార్ అసోసియేషన్ అభివృద్ధికి అందరి సహకారంతో పాటు పడుతానని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్నికల సహాయ అధికారులుగా ఎస్ సత్యనారాయణ, ఎం మహేశ్వరరావు వ్యవహరించారు.

## బూత్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి : పంతం నానాజీ

విశాలాంధ్ర - కాకినాడ : జనసేన, టీడీపీ, బిజెపిల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉమ్మడి మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ఉప యుక్తంగా ఉందని కూటమి అభ్యర్థి వెంకటేశ్వరరావు (నానాజీ) అన్నారు. మంగళవారం కాకినాడ రూరల్ కరప మండలంలో వివిధ గ్రామాల్లో పూర్తి ఏజెంట్లకు ఓటర్ లిస్ట్ పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. వైసిపి ప్రభుత్వం దొంగ ఓట్లతో గెలవాలని సతవిధాల ప్రయత్నం చేస్తుందన్నారు. అధికార యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని, చాలా చోట్ల నకిలీ ఓట్లను చేర్పించారని, నియోజ వర్గంలో అటువంటి చర్యలు జరగకుండా అప్రమత్త కావాలని బూత్ ఏజెంట్లకు తెలియజేశారు. పలు గ్రామాల్లో బూత్ ఏజెంట్లకు ఓటర్ల లిస్ట్ పై అవగాహన కల్పిం చడం, టిడిపి, బిజెపి కార్యకర్తల పరిచయ కార్యక్రమం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, కోకో ఆర్డి నేటర్ కటకంశెట్టి బాబి, టిడిపి రూరల్ ఎలక్షన్ కన్వీనర్ నులుకుర్తి వెంకటేశ్వరరావు, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహిని కేశవ స్వామికి విరాళం



విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల లో ర్యాలీ గ్రామంలోని వెలిసిన పురా తనమైన దేవాలయాల్లో విశిష్ట కలిగిన ఆలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం. ముందు పురుషుని రూపం వెనుక స్త్రీ రూపంలో స్వామి వారు దర్శనమిస్తారు. నెల్లూరు వాస్తవ్యులు పులకండం తన్విశ్రీ వర్ధన్, మేఘశ్రీవర్ధన్ అన్నదాన పథకమునకు రూ.5,116లు విరాళం అందించారు.

## గ్రామాల్లో టీడీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - కపి లేశ్వరపురం :అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలే శ్వర పురం మండలం నల్లూరు, వెదురు మూడి, కాలేరు, టేకి గ్రామాలలో మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ మే 13న నెలలో జరగబోయే ఎన్నికలలో రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థిగా హరీష్ మాధుర్, ఎమ్మెల్యే అభ్య ర్థిగా తనను గెలిపించవల సిందిగా ఓటర్లను అభ్యర్థించారు. సంపద సృష్టి ద్వారా రాష్ట్రాన్ని అభి వృద్ధి పథంలో నడిపించాలంటే ఒక చంద్రబాబుకే సాధ్యమని వేగుళ్ళ అన్నారు. బుధవారం ఉదయం 9గంటలకు మండపేట పట్టణం కలువ పువ్వు సెంటర్‌లో జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే వేగుళ్ళ విజ్ఞప్తి చేశారు. టేకి గ్రామ టిడిపి అధ్యక్షుడు మేడిశెట్టి వెంకటరమణ మండల సెక్రెటరీ మేడిశెట్టి శ్రీనివాసు, దాసరి శ్రీను, జనసేన నాయకుడు చింత శ్రీని వాసు, కోలా శ్రీను, వెదురుమూడి టీడీపీ అధ్యక్షుడు బోణం నాని బాబు, కాలేరు సర్పంచ్ దాయం కావేరీ శేఖర్, రెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు.

## వైసీపీతోనే సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : వైసీపీ ప్రభుత్వంతోనే నిరుపేదల కు సంక్షేమ పథకాలు అందుతాయని, యు కొత్త పల్లి మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, జడ్పిటిసి గుబ్బల తులసి కుమార్, రాష్ట్ర వైకాపా నాయకుడు రావు చిన్నా రావు తెలిపారు. మంగళవారం కొత్తపల్లి ముప్పా రపు అచ్చియమ్మ కళ్యాణ మండపంలో పత్రిక సమావేశం నిర్వహించారు. వైసిపి పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోలో ఉన్న పథకాలను ఆపార్టీ నాయకులు తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలను అమలు చేయడంతో పాటు వృద్ధాప్య పెన్షన్ 3500 రూపాయలు రెండు దఫాలుగా పెంచి ఇస్తామని అన్నారు. అమ్మ ఒడి 17వేలతో పాటు మరిన్ని పథకాలకు పెంచి అమలు చేస్తారని తెలియజేశారు. పిఠాపు రంలో వంగా గీత, కాకి నాడ పార్లమెంట్‌కి చలమలశెట్టి సునీల్ గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పి టిసి వెంగళ సుబ్బారావు, మండల సచివాలయ కన్వీనర్ ఉమ్మిడి జాన్, అమీనా బాద్ సర్పంచ్ నక్క మణికంఠ, మండల బీసీ సెల్ అధ్యక్షులు గింజాల శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో ఎమ్మెల్యే సత్తి దంపతులు

విశాలాంధ్ర - అనపర్తి : మండలంలోని కుతుకులూరులో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారా యణ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి, బిక్కవోలు,ఆర్ఎస్ పేట, తోటపేట లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అమ లు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు ఓటర్లకు వివరించారు. ఫ్యాన్ గుర్తుకేఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## కాలువలో యువకుని మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - నల్లజర్ల : మండలం నబిపేట గ్రామంలో మర్రి రవితేజ అనే యువకుడు అప్పుల బాధలు తట్టుకోలేక , కృష్ణమ్మ గూడెం పక్కన వున్నా కాలువలో ( సైఫాల్ ) దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎంతకీ అతగాడు కనిపించకపోతే కోవూరు నుండి గజి ఈతగాళ్లను తీసుకువచ్చి గాలించగా కాలువలో శవమై వున్నాడు. ఇతడు వారికోత మిషన్ డ్రైవింగ్ చేస్తాడు. భార్య, ఒకపాప ఉన్నారు. అమ్మ, నాన్న కూడా చనిపోయారు. ఒక అన్నయ్య ఉన్నాడు. గాలింపు చర్యల్లో నల్లజర్ల పోలీసులు సహకరించారు

## నేడు సినీ హీరో వైష్ణవ తేజ్ ప్రచారానికి రాక

### రేపు భవననిర్మాణ కార్మికులతో సమావేశం

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : యు కొత్తపల్లి మండలం ఉప్పాడలో చిత్రీకరించిన ఉప్పెన సినీ హీరో వైష్ణవ తేజ్ జనసేన పార్టీ ప్రచారంలో పాల్గొంటున్నట్లు జనసేన నాయకులు తెలిపారు. మంగళవారం సురక్ష ప్యాలస్ కళ్యాణ మండపంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర జనసేన ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ బుధవారం ప్రచారం కోసం వైష్ణవి తేజ్ మధ్యాహ్నం మూడు గంటలకు నవకొండవరం మీదగా కొండవరం, ఇసుకపల్లి సెంటర్, పాత ఇసుకపల్లి, నాగులపల్లి, రమణక్కపేట, రామరాగపురం, కోనపాపేట, శ్రీరాంపురం, మూలపేట, రామన్నపాలెం, ఉప్పాడ, కొత్తపల్లి మీదగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే రెండవ తేదీన సురక్ష ప్యాలెస్‌లో భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై నాగేంద్రబాబుతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మికులు పడుతున్న ఇబ్బందులపై చర్చిస్తున్నట్లు తెలిపారు. ఉప్పాడలో వైష్ణవ తేజ్ తొలి సినిమా చిత్రీకరించడంతో ఆయనకు కొత్తపల్లి మండలం పై అపారమైన గౌరవం ఉందని చిత్రీకరణ సమయంలో ఇక్కడ ప్రజలు చూపించిన ఆదరణ గొప్పది కావడంతో జనసేన ప్రచారానికి కొత్తపల్లి మండలం వైష్ణవ తేజ్ నిర్ణయించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి భారీ స్థాయిలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అలాగే మెగా అభిమానులు భారీ స్థాయిలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జ్యోతుల శ్రీనివాస్, తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, మొరాలశెట్టి సునీల్, కంబాల దాసు, మచ్చ అప్పాజీ, సానా నాగు, గవర రాంబాబు, కందేపల్లి నూకరాజు, బుజ్జి, టిడిపి నాయకులు అనిశెట్టి సత్యానంద రెడ్డి, గుండా అప్పారావు, గవర నాగేశ్వరరావు, ఆర్ దొరబాబు, నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి ఎన్డీఏ కూటమితోనే సాధ్యం

విశాలాంధ్ర - గండేపల్లి : రాష్ట్ర అభివృద్ధి ,సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా చేరాలంటే ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలని జ్యోతుల లక్ష్మీ దేవి, అనీష్ నెహ్రూ అన్నారు. మంగళవారం గండేపల్లి మండలం మురారి గ్రామంలో మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్, గ్రామ టిడిపి అధ్యక్షులు సుంకవిల్లి రాజు ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ కోడలు లక్ష్మీదేవి, మనవడు అనీష్ నెహ్రూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి తన మామ జ్యోతుల నెహ్రూను, జగ్గంపేట ఎమ్మెల్యేగా గెలిపించాలని మరియు జనసేన పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయుచున్న తంగెళ్ల ఉదయ శ్రీనివాస్‌కు గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అఖండమైన మెజార్టీతో గెలిపించాలని కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జన సైనికులు పాల్గొన్నారు.

## వరుపుల గెలుపు కోసం భార్య, కూతురు ప్రచారం

విశాలాంధ్ర - కాకినాడ,అన్నవరం : శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో మంగళవారం కాకినాడ ఎంపీ పత్తిపాడు ఎమ్మెల్యే వైఎస్ఆర్ సిపి అభ్యర్థులు చలమలశెట్టి సునీల్, వరుపుల సుబ్బారావుల గెలుపు కోసం సుబ్బారావు భార్య, కూతురు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా అన్నవరం గ్రామ వైయస్సార్ నాయకులు వరుపుల కుటుంబ సభ్యులు వరుపుల వెంకట లక్ష్మీ, వీణలకు ఆత్మీయ స్వాగతం పలికారు. ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యేగా వరుపుల సుబ్బారావుకు, ఎంపీగా చలమలశెట్టి సునీల్‌కు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సిఎమ్ జగన్మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను, గతంలో ప్రత్తిపాడుకు 2 సార్లు సుబ్బారావు శాసనసభ్యుడిగా పనిచేసి చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దడాల సతీష్, గ్రామసర్పంచ్ శెట్టిబత్తుల కుమారరాజా, కొండపల్లి అప్పారావు, ఉప సర్పంచ్ బొబ్బిలి వెంకన్న బాబు, కొండపల్లి అప్పారావు, సుర మర్ల మధుబాబు, బలువు రాంబాబు, కొల్లు బాబురావు, సింగంపల్లి రాము,తాటిపాక కృష్ణ పాల్గొన్నారు.

# వేగుళ్ల గెలుపునకు ప్రతిఒక్కరు కృషి చేయాలి

– మండపేట నియోజకవర్గ పరిశీలకులు గంగిశెట్టి చంటిబాబు

విశాలాంధ్ర - రాజానగరం, మండపేట : మండపేట అసెంబ్లీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి వేగుళ్ళ జోగేశ్వరరావు గెలుపు తెలుగు తమ్ముళ్లు నడుం బిగించాలని జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు,మండపేట నియోజకవర్గ పరిశీలకులు గంగిశెట్టి చంటిబాబు అన్నారు. మండపేట నియోజకవర్గ పరిశీలకులుగా గంగిశెట్టి చంటిబాబును నియమిస్తూ టీడీపీ అధినేత నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా గంగిశెట్టి చంటిబాబు మంగళవారం మండపేట చేరుకొని ఎమ్మెల్యే అభ్యర్థి వేగుల జోగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు చెప్పారు.దీనిలో భాగంగా స్థానిక ఏడిద,ఏడిద సీతానగరం గ్రామాల్లో అక్కడి నాయకులతో పర్యటించి టీడీపీ అవలంబిస్తున్న విధానాలను వివరించారు. వేగుళ్ళ గెలుపుకి ప్రతిఒక్కరు కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. కూటమి అధికారంలోకి రాగానే వేగుళ్లకి మంత్రి స్థానం ఖాయమని తద్వారా మండపేట మరింత అభివృద్ధికి శ్రీకారం చుట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగుల శ్రీను, పిడుగు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గేష్ కుమార్తె, సోదరి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను అమలు చేసేందుకు తెలుగుదేశం పార్టీ, కూటమి అభ్యర్థి కందుల దుర్గేష్ కు ఒక్క అవకాశం ఇవ్వాలని దుర్గేష్ కుమార్తె రంగప్రియ, సోదరి పోతుల రేవతి లు మంగళవారం సూర్యారావు పాలెం లో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ మహిళలను కలుసుకొని మేనిఫెస్టో గురించి వివరించి చెబుతున్నారు. మహిళలకు మేలు చేసే మేనిఫెస్టో ద్వారా తప్పనిసరిగా కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉండ్రాజవరం ఎంపీటీసీ వీరమళ్ళ వరలక్ష్మి, నాయకులు వల్లేపల్లి రాజా, నందిన శ్రీనివాసరావు, వేమన శ్రీనివాసరావు, రుద్ర నరసింహారావు, నిమ్మగడ్డ సునీల్, కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఆచంట సాయిరాం, బాబి రమేష్, కోటిపల్లి భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మిడి వెంకట్రావుకు విశ్వహిందూ పరిషత్ సభ్యుల సత్కారం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన ఉమ్మిడి వెంకట్రావును మంగళవారం ఆయన స్వగృహంలో మండల విశ్వహిందూ పరిషత్ సభ్యులు అధ్యక్ష, కార్యదర్శులు అలమండ దుర్గా వెంకట ప్రసాద్, కిరీటి బాబు మర్యాద పూర్వకంగా కలిసి వెంకట్రావును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి త్రినాథ్, గొల్లపల్లి సత్యనారాయణలు ఉన్నారు.

## వైఎస్ జగన్‌ను ఓడించాలి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : మాదిగలు జగన్‌ను ఈ ఎన్నికల్లో ఓడించాలని మాదిగ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ ఐదేళ్లలో మాదిగల సంక్షేమానికి ఒక్క రూపాయి ఖర్చు చేయ లేదని, జగన్ ను ఓడించకపోతే మాదిగలకు భవిష్యత్తు ఉండదన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తేనే మాదిగలకు భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. 2024 ఎన్నికల్లో కూడా టీడీపీ,జనసేన బీజేపీ కూటమి సీట్ల పంపిణీలో సమన్యాయం చేశారని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో నవ్య మాదిగ చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేజెండ్ల సుబ్బారావు,బేడ బుడగ జంగం రాష్ట్ర అధ్యక్షుడు వనం నాగేశ్వరరావు, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెట్టె సుజన్ రావు,కావూరి వరలక్ష్మి, దిగమర్తి బెంజుమన్, పల్లాబత్తుల సుధారాణి,గాలింకి రాము, గాలింకి పవన్ పాల్గొన్నారు.

## తలరాతలు మార్చే ప్రభుత్వానికి ఓటు వేయాలి : నెహ్రూ

విశాలాంధ్ర - కిర్లంపూడి : మీ తలరాతలు మార్చే ప్రభుత్వానికి తొలి ఓటు వేసి గెలిపించాలని టిడిపి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ అభ్యర్థించారు. కిర్లంపూడి మండలంలోని నూతన ఓటర్లతో మంగళవారం తోట గోపాలకృష్ణ పార్టీ మండల అధ్యక్షులు చదరం చంటిబాబు అధ్యక్షతన జ్యోతుల నెహ్రూ ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ ఎన్నికల కోఆర్డినేటర్ తోట నవీన్ హాజరయ్యారు.


కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్,
కొసమట్టం సిటీ సెంటర్, ఫ్లోర్ నెం. 4 అండ్ 5,
టి.వి. రోడ్డు, కొట్టయమ్, కేరళ-686001

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.,

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా ఇక్కడ కొసమట్టం ఫైనాన్స్‌లో బంగారం మీద ఋణం, వడ్డీ కట్టక గడువు సమయం మించిపోయిన బంగారము క్రింద తెలుపబడిన జి.యల్.నెంబర్ల ప్రకారం బహిరంగంగా వేలం వేయుచున్నాము. ఈ వివరములు ముందే మేము మీకు రిజిష్టరు లెటర్స్ ద్వారా తెలిపియున్నాము. ఇదే వివరాలు ఏదైనా బ్రాంచిలో వేలము వేయుచున్నామో అదే బ్రాంచిలో జి.యల్.నెంబర్ల ప్రకారం నోటీసు బోర్డులో పెట్టడం జరిగింది.

బంగారం వేలం వేయు స్థలం : వేలం వేయు బంగారం వివరములు :

**తూర్పు గోదావరి పరిధి : కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్**, రాజమండ్రి బ్రాంచి, డోర్ నెం. 21-1-1, మొదటి అంతస్తు, తుమ్మలవ, దేవిచౌక్, కోర్లంపేట, రాజమండ్రి, తూ.గో. జిల్లా, ఏ.పి. పిన్: 533 101. **ఫోన్: 0883-2475827. తేది: 27-05-2024, మధ్యాహ్నం 2:00 గంటలకు.**

**అమలాపురం:** 4849 4858 4892 4906 4910 4914 4928 4941 4942 4944 4946 4947 4951 4959 4962 4965 4966 4968 4971 4977 4979 4982 4995 5010 5011 5014 5015 5023 5024 5043 5044 5045 5075. **గొల్లప్రోలు:** 5935 9368 9607 9625 9629 9633 9645 9648 9656 9658 9659 9663 9691 9717 9721 9726 9727 9750 9751 9796 9804 9817 9827 9833 9840 9845 9850 9856 9862 9867 9869 9885 9888 9902 9913 9920 9921 9937 9943 9948 9949 9956 9964 9967 9977 9979 9983 9997 9998 10000 10007 10008 10009 10010 10017 10021 10031 10034 10035 10038 10046 10054 10070 10079 10096 10112. **కాకినాడ :** 4668 4835 5522 5527 5553 5554 5558 5579 5592 5593 5607 5608 5632 5643 5651 5654 5662 5663 5665 5689. **కత్తిపూడి :** 2146 2177 2249 2275 2344 2345 2346 2348 2392 2402 2407 2411 2423 2427 2453 2454 2463 2466 2467 2482 2496 2511 2517 2524 2526 2530 2531 2532 2533. **మల్కిపురం:** 12455 12477 12535 12536 12551 12552 12553 12554 12730 12891 12898 12908 12914 12917 12919 12920 12921 12923 12925 12926 12927 12928 12935 12938 12976 12985 12986 12993 12994 12996 12997 13003 13007 13023 13025 13026 13044 13048 13051 13052 13059 13062 13066 13067 13070 13073 13074 13078 13082 13084 13098 13099 13106 13117 13121 13122 13125 13126 13128 13131 13135 13146 13156 13161 13181 13184 13191 13196 13202 13207 13209 13210 13223 13228 13250 13256 13268 13273 13279 13280 13287 13288 13289 13294 13296 13297 13298 13299 13300 13301 13307. **రాజమండ్రి:** 9594 9597 9636 9662 9697 9709 9731 9745 9750 9761 9767 9768 9776 9783 9799 9800 9801 9810 9816 9826 9830 9840 9844 9845 9888 9891 9908 9912 9917 9928 9937 9940 9951 9956 9971 9973 9986 9997 10012 10047 10049. **తుని:** 13279 13289 13291 13313 13344 13447 13451 13469 13470 13489 13493 13520 13526 13560 13561 13575 13653 13658 13691 13716 13721 13723 13732 13733 13769 13772 13777 13781 13815 13829 13839 13840 13859 13925 13926 13927. **యానం:** 5432 5451 5494 5508 5514 5516 5542 5543 5545 5554 5555 5557 5575 5582 5583 5594 5605 5639 5646 5660 5664.

నోట్: 1) వేలంలో పాల్గొనదలచినారు రూ. 1,00,000/- కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ పేరుపైన ఆర్‌టిజిఎస్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఉ. 11. గం. లోపు డబ్బు డిపాజిట్ చేయాలి. వేలం తరువాత ఎవరు డిపాజిట్ చేస్తారో వారికి డబ్బు వెనక్కి ఇవ్వబడును. (2) వేలానికి వచ్చినవారు గుర్తింపు కార్డు, లే రెసిడెన్స్ ప్రూఫ్ కచ్చితంగా తీసుకుని రావాలి. లిస్ట్‌లో వున్న మొత్తం బంగారం చెప్పినరోజు వేలం వెయ్యకపోతే మరుసటి రోజు ఆఫీసు పనిచేయు వేళల్లో బంగారు వేలం వేయడానికి, వేలం సమయాన్ని ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మార్చడానికి మా కంపెనీకి పూర్తి అధికారం ఉంది. వేలంలో బంగారం తీసుకున్న వారు 5 శాతం అదేరోజు కట్టాలి. ఒక వారం రోజులలో మిగతా నగదు కట్టి బంగారం తీసుకుని వెళ్ళాలి. తేది, స్థలం మార్చుటకు కంపెని వారికి సర్వహక్కులు కలవు. పూర్తి వివరాల కోసం **26-05-2024**వ తేదీ లోపు సంప్రదించగలరు. ఫోన్ : **0866-2435456**

**తేది: 01-05-2024** విజయవాడ. ఆథరైజ్డ్ ఆఫీసర్, కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.

## కాంగ్రెస్, వామపక్షాల అభ్యర్థులను గెలిపించండి

**విశాలాంధ్ర-ఏలూరు:** దేశంలో ప్రమాదకరంగా మారిన బిజెపి నియంతృత్వ పాలనను అడ్డుకోవాలంటే కాంగ్రెస్, వామపక్ష పార్టీలను గెలిపించాలని భారత్ బచావో పిలుపు ఇచ్చింది. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా భారత్ బచావో రాష్ట్ర నాయకత్వ బృందం ఏలూరులో పర్యటించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో భారత్ బచావో రాష్ట్ర వైస్ చైర్మన్, గూడూరు సీతామహలక్ష్మి, పెరియార్ అంబేద్కర్ పూలే, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ మస్తాన్, జిల్లా అధ్యక్షుడు గుబ్బల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కే రాజనాల రామ్మోహన్రావు సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పి కిషోర్, ఏలూరు ఇండియా కూటమి అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు లతో కలిసి ప్రెస్ మీట్‌లో మాట్లాడారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో గత పది సంవత్సరాలలో బిజెపి పరిపాలన పరిశీలిస్తే ప్రజాస్వామ్య హక్కులకు భంగం వాటిల్లిందని అన్నారు. విద్యా విధానంలో దేశ చరిత్రను వక్రీకరిస్తూ, కాసాయికరణ తీసుకొచ్చిందని విమర్శించారు. అంబేద్కర్ రాసిన లౌకిక రాజ్యాంగాన్ని మత రాజ్యాంగంగా మార్చాలని బిజెపి విల్లు ఊరుతుందని ఎద్దేవా చేశారు. బిజెపి ఎంపీలు ఎన్నికల ప్రచారంలో పార్లమెంట్లో అత్యధిక సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామని ప్రకటించడమే దానికి నిదర్శనం అన్నారు. మణిపూర్ కర్ణాటక ఢిల్లీ తదితర రాష్ట్రాల్లో మైనార్టీలపై దాడులు జరిగాయని పేర్కొన్నారు బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న కవులు రచయితలు ప్రొఫెసర్లను దేశ ద్రోహం పేరుతో అరెస్టు చేసి జైలలోకి నెట్టిందన్నారు. ఆర్ఎస్ఎస్ రాజకీయ రూపమే బిజెపి అని అన్నారు. ఇండియా కూటమిగా ఏర్పడి పని చేస్తున్న కాంగ్రెస్ వామపక్ష పార్టీలను ఈ రాష్ట్రంలో ప్రజలంతా గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వామపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ సిస్టమ్

నిడదవోలు-కొవ్వూరు స్టేషన్‌ల మధ్య అందుబాటులోకి



**విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) :** రైలు నియంత్రణ, ప్రమాదాల నివారణకు చేపట్టిను అధునీకరణ పనుల్లో భాగంగా విజయవాడ డివిజన్‌లో నిడదవోలు-కొవ్వూరు స్టేషన్‌ల మధ్య 14.82 కి.మీ అధునాతన ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ సిస్టమ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు.ఇప్పటి వరకు డివిజన్‌లో 37.7 కి.మీ పొడవున ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ సిస్టమ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు అయ్యింది. విజయవాడ డివిజన్‌లో రైల్వే నెట్‌వర్క్‌లో భద్రత,సామర్థ్యాన్ని పెంపొందించడం గతి శక్తి యూనిట్ లక్ష్యం దానిలో భాగంగా అధునాతన మౌలిక సదుపాయాల అప్‌గ్రేడ్‌లో నిడద వోలు-కొవ్వూరు స్టేషన్‌ల మధ్య 14.82 కి.మీ విస్తరణ కోసం అధునాతన ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ సిస్టమ్‌ను ప్రా రంచారు. నిడదవోలు-కొవ్వూరు సెక్షన్‌లోని అత్యంత రద్దీ సెక్షన్‌లో ఈ ప్రాజెక్ట్‌ని అమలుచేయడానికి రూ.21.83 కోట్లతో 9నెలలో పూర్తి చేశారు.

## టీడీపీ మేనిఫెస్టో విడుదల

**విశాలాంధ్ర - కాజులూరు :** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబునాయుడు జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ విడుదల చేసిన మేనిఫెస్టో అన్ని వర్గాలు ప్రజలకు న్యాయం చేకూరి విధంగా ఉందని కాకినాడ రూరల్ నియోజకవర్గ ఎన్నికల కోఆర్డినేటర్ రామచంద్రాపురం నియోజక వర్గం స్టార్ క్యాంపెనర్ లుకుర్తి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం కూటమి అభ్యర్థి సుభాష్ రామచంద్రపురం మండలంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారరలో ఆయన పాల్గొన్నారు.

# మేడే ఉద్యమ స్ఫూర్తితో పోరాటాలకు సమాయత్తం కావాలి

- కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు, హక్కులు పరిరక్షించుకోవాలి
- పతాకావిష్కరణలు, సభలు, ర్యాలీని విజయవంతం చేయాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల పిలుపు

**విశాలాంధ్ర - తణుకు :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ఏఐటీయూసీ, సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం తణుకులో జరుగనున్న పతాకావిష్కరణలు, సభలు , ర్యాలీలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు, సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కోరారు. మంగళవారం తణుకు అక్కమాంబ టెక్స్ టైల్స్, సత్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్ ఫ్యాక్టరీల గేటు వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశాల్లో భీమారావు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు,హక్కులు పరిరక్షణ కోరుతూ కార్మికులు పెద్ద ఎత్తున నినదించాలని కోరారు.కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మికులను కట్టుబానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా మేడే ఉద్యమ స్ఫూర్తితో పోరాటాలకు సమాయత్తం కావాలన్నారు. మేడే సందర్భంగా బుధవారం ఉదయం 9 గంటలకు తణుకు సురాజ్య భవన్ నుంచి ప్రదర్శన ప్రారంభమవుతుందని రాష్ట్ర పతి రోడ్ మీదుగా ప్రదర్శన జరుగుతుందన్నారు. ఈప్రదర్శనలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆఫ్ అక్కమాంబ టెక్స్ టైల్స్ కార్యదర్శి తుమ్మలపల్లి శ్రీనివాస్, సత్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్ కార్యదర్శి దాకే ముసలయ్య, కార్మిక సంఘాల నాయకులు ఎ.గోపాలకృష్ణ, దేవ పెద్ది రాజు, అనంత విక్రమ్,తోట నాగేశ్వరరావు, పుచ్చకాయల భాస్కరరావు ,గరగ శ్రీనివాస్, కరుటూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలి

### ఎన్నికల సిబ్బందికి పరిశీలకులు కమల్‌కాంత్ సూచన

**విశాలాంధ్ర - కొవ్వూరు :** ఎన్నికల్లో సిబ్బంది నిష్పక్షపాతంగా వ్యవహరించి విధులు నిర్వర్తించాలని ఎన్నికల పరిశీలకులు కమల్‌కాంత్‌అన్నారు. కొవ్వూరు అసెంబ్లి నియోజక వర్గ ఎన్ని కల్లో పోటీ చేస్తున్న రాజకీయ పార్టీ అభ్యర్థులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాలు పై అవగాహన కల్పించడం జరిగిందనీ సాధారణ పరిశీలకులు కమల్ కాంత్ సరోఫ్, నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, అసుతోష్ శ్రీ వాట్సవ్ తెలియ చేశారు ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి అసుతోష్ శ్రీ వాట్సప్ మాట్లాడుతూ, సోమవారం నామినేషన్ల స్క్రూటిని ఉప సంహరణ అనంతరం 12 మంది అభ్యర్దులు పోటిలో ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే పోటిలో నిలిచిన అభ్యర్థులకు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి అందజేశామన్నారు. ప్రచారం, పర్యటన నేపథ్యంలో అనుమతులు తప్పనిసరి అని పేర్కొన్నారు. రానున్న 12 రోజులు ఏ రోజు ఏ కార్యక్రమం నిర్వహిస్తున్నమో అభ్యర్థులు ముందుగా తెలియ చేయను న్నట్లు తెలిపారు. ర్యాండమైజేషన్, హెూం ఓటింగు, పోలింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్, మైక్రో అబ్జర్వర్స్, అత్యవసర సేవలు నిర్వ హించే వారికి ఏ ఏ రోజు ల్లో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రి య ఉంటుందో సమా చారం అందించి రశీదు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా కమల్ కాంత్ సరోఫ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పోటిలో ఉన్న అభ్యర్థులు ఖచ్చితంగా పాటించాలని కోరారు. అను మతులకు లోబడి అసెంబ్లి నియోజక వర్గ పరిధి లోనే పర్యటనలు ఉండాలని కోరారు. నియోజక వర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులుగా ధవళేశ్వరం కాటన్ గెస్ట్ హౌస్‌లో ఉద యం 9 నుంచి 10 వరకు మే 12 వ తేదీ వరకు రాజకీయ పార్టీలకు, ప్రజలకి అందుబా టులో ఉంటామని తెలియ చేశారు. ఎన్నికలకి సంబంధించిన ఎటువంటి ఫిర్యాదులనైనా నేరుగా అందచెయ్యా వచ్చున ని, లేదా ఫోన్ నంబర్ 8977935106 ను ఫోను ద్వారా ఫిర్యాదు చేయవచ్చు నని ఆయన తెలియ చేశారు. వ్యయ పరిశీలకులు రోహిత్ నగర్ మాట్లాడుతూ, ఖర్చుల విషయంలో ఖచ్చితత్వం పాటించాలని స్పష్టం చేశారు. ఖర్చులు 40 లక్షలకు మిం చకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. విజిలెన్స్ అధికా రులు తనిఖీలు నిర్వహించి, అభ్యర్థులు ఖాతాలో ఖర్చులుగా చూపిస్తామని అన్నారు. ఈ సమావేశంలోనియోజకవర్గ మండల తహశీల్దార్లు పాల్గొన్నారు.

## బిల్స్ లేకుండా తరలిస్తున్న బంగారం, వెండి వస్తువుల పట్టివేత

**విశాలాంధ్ర - రావులపాలెం :** విజయవాడ వైపు నుంచి అమలాపురం వైపుకు ఏపీ 39యు 15 05నెంబర్‌ఉన్న బివిసి లాజిస్టిక్స్‌లో సుమారు 9:530 కేజీల బంగారం, 1871 గ్రాముల వెండి వస్తువులు సరైన బిల్స్ లేకుండా తీసు కువెళుతున్నందున ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్ట్ గోపాలపురంలో సదరు వెహికల్ తనిఖీ చేసి ఎస్ఎస్‌టి టీం ఇన్చార్జి రావులపాడు పంచాయతీ సెక్రెటరీ పట్టాభి సీతారా మయ్య, రావులపాలెం సీఐ ఆంజనేయులు , సిబ్బంది పిసి విజయ్ కుమార్, ఆత్రేయపురం పిసి రాజశేఖర్ సదరు వస్తువులను సీజ్ చేశారు. సదరు వస్తువుల విలువ రూ.6,70కోట్ల 16, 362 రూపాయలుగా ఉన్నది. ఉన్నతాధికారులు ఉత్తర్వులు ప్రకారం ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్‌కి అందజేస్తారు.

**విశాలాంధ్ర - రాజమండ్రి :** ఇండియా కూటమిని బలపరచాలని ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై ఓటు వేయాలని కోరుతూ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి బహిరంగసభకు సీపీఐ నాయకత్వంలో తరలి వెళుతున్న వందలాది మంది ప్రజలు.

## 9 మంది వలంటీర్ల రాజీనామా

**విశాలాంధ్ర - కాకినాడ :** జగనన్నకు మద్దతుగా ఎన్నికల్లో మళ్లీ వైసీపీ ప్రభు త్వానికి మద్దతుగా ఉంటా మని కొవ్వాడ గ్రామానికి చెందిన 9 మంది వలంటీర్లు ఎంపీపీ గోపిశెట్టి ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. స్థానిక వైద్య నగర్ ఎమ్మెల్యే కన్నబాబు క్యాంపు కార్యాలయంలో కొవ్వాడ గ్రామానికి చెందిన వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేసి వైసిపి పార్టీకి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూర నియోజకవర్గంలో మళ్ళీ ఎమ్మెల్యేగా కన్నబాబును రాష్ట్రంలో మళ్లీ సీఎంగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని చూడాలని ఉద్దేశంతో అందరూ స్వచ్ఛందంగా వైసీపీ పార్టీలో గెరిపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ జాన్ ప్రభాకర్ కొవ్వాడ గ్రామ వైసీపీ అధ్యక్షుడు రవి మాజీ ఉపసర్పంచ్ సుధీర్ కొవ్వాడ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.